



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 28-05-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 212 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ భేటీ..

- నీతి ఆయోగ్ భేటీకి గైర్హాజరైన 9 రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- సమావేశంలో పాల్గొనకపోవడంపై వివిధ కారణాలు వెల్లడించిన సీఎంలు
- 'వికసిత్ భారత్ @ 2047' అనే థీమ్‌తో నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం




దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం శనివారం మధ్యాహ్నం ప్రారంభమైంది. పాలక మండలిలో సభ్యులుగా ఉన్న పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అయితే ఈ సమావేశానికి 9 రాష్ట్రాల ముఖ్యమంత్రులు దూరంగా ఉన్నారు. తెలంగాణ, పంజాబ్, దిల్లీ, పశ్చిమ బెంగాల్, బిహార్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, రాజస్థాన్ సీఎంలు ఈ భేటీకి హాజరుకావట్లేదని ఇప్పటికే ప్రకటించారు.

దిల్లీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులు, బదిలీల విషయమై కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన నేపథ్యంలో నీతి ఆయోగ్ నిర్వహించే సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. దేశంలో సహకార సమాఖ్య వ్యవస్థ ఒక పరిహాసంగా మారిందని ఆయన విమర్శించారు.

నీతి ఆయోగ్ సమావేశానికి తాను రాలేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. అయితే, తమ రాష్ట్రం తరఫున రాష్ట్ర ఆర్థిక మంత్రి, చీఫ్ సెక్రటరీని పంపించేందుకు అనుమతినివ్వాలని టీఎంసీ ప్రభుత్వం కోరింది. అయితే, ఈ అభ్యర్థనను కేంద్రం తిరస్కరించింది.

ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాల నేపథ్యంలో తరువాయి 2లో..

## ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతంచేయాలి

### నీతి ఆయోగ్ సమావేశం లో సీఎం జగన్



న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ 8వ పాలకమండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశాను ద్దేశించి ప్రసంగించిన సీఎం.. దీంతో పాటు నీతిఆయోగ్ చర్చించే వివిధ అంశాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించేలా నోట్‌ను సమావేశానికి సమర్పించారు. సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతంచేయాలి. తద్వారా ఆర్థికవ్యవస్థ శ్రీఘ్రగతిన పురోగమిస్తుంది. భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చు చాలా ఎక్కువగా ఉంది. లాజిస్టిక్స్ కోసం పెడుతున్న ఖర్చు తరువాయి 2లో..

## 29న జిఎస్ఎల్వి -ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేసింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈ నెల 29 వ తేదీ ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జిఎస్ఎల్ వి -ఎఫ్12 రాకెట్ ను ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ రాకెట్ ద్వారా ఎన్ వి ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. శ్రీహరికోట లోని రెండవ ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుంది. 2232 కిలోల బరువు ఉండే ఎన్ వి ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని భూధృవ కక్షలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ ఉపగ్రహం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరనున్నాయి. ప్రస్తుతం మొబైల్ ఫోన్ లలో వాడుతున్న జిపిఎస్ తరహాలో నేవిగేషన్ ఉపగ్రహం సేవలు అందిస్తుంది. దీంతో పాటుగా భూగోళ,సముద్ర మార్గాలలో దారి చూపడానికి వైమానిక ప్రయోజనాల కోసం ఉపయోగ పడుతుంది. వ్యవసాయ రంగానికి, విమానాల సర్వీసులకు, అత్యవసర ప్రయోజనాలకు, సముద్రంలో మత్య సంపదను గుర్తించడానికి, వివిధ ప్రభుత్వ శాఖల ప్రయోజనాల కోసం ఈ ఉపగ్రహంఉపయోగపడుతుంది. 51.7 మీటర్లు ఎత్తు, 420 టన్నులు బరువు కలిగిన జిఎస్ఎల్వి -ఎఫ్12 రాకెట్ మొత్తం 3 స్టేజిలు ఉంటుంది. రాకెట్ ప్రయోగం జరిగిన తరువాయి 2లో..

# రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటా

- పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది రాష్ట్రం పరిస్థితి
- మహానాడు కార్యక్రమం రాజమహేంద్రవరంలో తెదేపా అధినేత చంద్రబాబు




రాజమహేంద్రవరం, (విజయభాను న్యూస్) తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమం రాజమహేంద్రవరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. రాజమహేంద్రవరం మొత్తం పసుపుమయంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోని పార్టీ కార్యకర్తలు, శ్రేణులు మహానాడుకు భారీగా హాజరయ్యారు. మహానాడులో భాగంగా తొలిరోజైన ఇవాళ ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నారు. మరో 35 వేల మంది వరకూ కార్యకర్తలు వస్తారని అంచనా. కార్యక్రమానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు మొదటగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడును ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. "ఈసారి మహానాడుకు ఒక ప్రత్యేకత ఉంది. ఎన్నో 'మహానాడు'లను చూశాను. కానీ, ఇంతకుముందెప్పుడూ కనిపించని ఉత్సాహం ఇవాళ చూస్తున్నాను. ఎన్టీఆర్ శత జయంతిని ప్రపంచమంతా నిర్వహించుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో ఏ నాయకుడికి జరగనంత గొప్పగా శతజయంతిని చేశాం. క్రీస్తు శకం మాదిరిగా ఎన్టీఆర్ శకం ప్రారంభమవుతుంది. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని తరువాయి 2లో..

# కేంద్ర జలశక్తి మంత్రితో సీఎం జగన్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయం నిధులు సహా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఎం కోరారు. సుమారు అరగంటపాటు సమావేశం కొనసాగగా.. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సానుకూలంగా స్పందించారు. అంతకుముందు నీతి ఆయోగ్ 8వ పాలకమండలి సమావేశంలో సీఎం జగన్ పాల్గొన్నారు. సమావేశా నుద్దేశించి ప్రసంగించిన సీఎం.. ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతంచేయాలని తద్వారా ఆర్థికవ్యవస్థ శ్రీఘ్రగతిన పురోగమిస్తుందన్నారు. అలాగే నీతి ఆయోగ్ చర్చించే వివిధ అంశాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించేలా నోట్‌ను సమావేశానికి సమర్పించారు. కాగా, మూడు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం శుక్రవారం నాడు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సుమారు తరువాయి 2లో..



## తిరుమలకు పోటెత్తిన భక్తులు..

### శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటలు

తిరుమల: శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. శనివారం సాయంత్రానికి ఎస్-ఎస్‌డీ టోకెన్లు లేకుండా క్యూలైన్లలో వచ్చిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లలో నిండిపోయి శిలాతోరణం వరకు వేచి ఉన్నారు. వీరికి సుమారు 24 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుందని తితిదే తెలిపింది. క్యూలైన్‌లోని భక్తులకు తితిదే తాగునీరు, అన్నప్రసాదాలను అందిస్తోంది. శుక్రవారం శ్రీవారిని 79,486 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.72 కోట్లు హుండీ కానుకలు లభించాయి. 40,250 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది.






# జిల్లాలో 301 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతి పాదనలకు ఆమోదం



### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జిల్లాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వ హించుచున్న 301 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. కలెక్టర్ ఛాంబర్ లో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ డి ఎం ఎ సి, అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించిన విషయాలను తరువాయి 4లో..

# మధురవాడ పరిసర ప్రాంతాలలో ఆక్రమణలను తొలగించండి

## – జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్



మధురవాడ (విజయభాను న్యూస్) : మధురవాడ పరిసర ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించాలని జి వి ఎం సి కమిషనర్ సిఏం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం అయిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మధురవాడ ప్రధాన రహదారులు, చంద్రంపాలెం, దుర్గా నగర్, మిథిలాపూరి కాలనీ, మారికవలస, నగర పాలెం, కొమ్మాది జంక్షన్, బోయపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధురవాడ, మిథిలాపూర్ కాలనీ పరిసర ప్రాంతాలలో ఆక్రమణలు అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాలువలు శుభ్రం చేసినప్పటికీ వాటి చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించడం లేదని, వాటిని వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రధాన గెడ్డలోని పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని, వర్షపు నీటికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వీధులలో ప్లాస్టిక్ అధికంగా కనిపిస్తుందని ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి వాటి నిర్మలనకు కృషి చేయాలని అన్నారు.

# బిచ్చగాడు 2 కి విశేష ఆదరణ

## – హీరో విజయ్ ఆంటోనీ



జగదాంబ (విజయభాను న్యూస్) : తాను నటించిన బిచ్చగాడు – 2 సినిమాను విశేషంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అని తమిళ హీరో విజయ్ ఆంటోనీ అన్నారు. విశాఖలో జరిగిన సక్సెస్ టూర్ లో భాగంగా ఆయన శనివారం జగదాంబ థియేటర్ లో మేట్నే షో విరామ సమయంలో ప్రేక్షకులతో మాట్లాడారు. బిచ్చగాడు నీ మించి బిచ్చగాడు –2 విజయవంతం అవ్వడం సంతోషంగా వుంది అన్నారు. ఈ రెండు సినిమాలు తెలుగులో సూపర్ హిట్స్ కావడం ఆనందంగా వుంది అన్నారు. ఆర్ కే బీచ్ లో సాయంత్రం జరిగే సక్సెస్ మీట్ లో విశాఖ ప్రజలు పాల్గొనాలి అని ఆయన కోరారు. డిస్ట్రిబ్యూటర్ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ, ఈ సినిమా తమిళం కన్నా తెలుగులోనే బాగా విజయ వంతం అవ్వడం విశేషం అన్నారు. ఆంధ్రా లో నే అతి పెద్ద థియేటర్ అయిన జగదాంబ లో బిచ్చగాడు – 2 సినిమా విజయ వంతంగా హౌస్ ఫుల్ అవుతున్నాయి అన్నారు. ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్వి పిక్చర్స్ ద్వారా విడుదలైందని తెలిపారు.

కథ బాగుంటే హీరో ఎవరు అయినా సరే సినిమా హిట్ అవుతుంది అనడానికి ఈ సినిమా ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో థియేటర్ అధినేత వి. జగదీష్, మేనేజర్ రాజు, పూర్వీ పిక్చర్స్ అధినేత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వంపై పోరాటమే

## – ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి ఆస్కారావు



ద్వారకా నగర్ (విజయభాను న్యూస్): సమస్యలు పరిష్కరించని ప్రభుత్వంపై పోరాటమే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి ఆస్కారావు పేర్కొన్నారు.జీవీఎంసీ గాంధీ బొమ్మ దగ్గర ఆందోళనలో భాగంగా రిలే నిరాహార దీక్షను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి అస్కారావు మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కేశారన్నారు. జిపిఎఫ్ సొమ్మును దొంగిలించారు.తీసుకొన్న జిపిఎఫ్ కి వడ్డీలు పడుతున్నాం.ఇదేమి ప్రభుత్వం ఇదేమి పాలన,కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పై నోరు విప్పని సీఎం.తక్షణమే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.జిపిఎఫ్ ఖాతాలో సొమ్ము జమ చేయాలి.డి ఏ లను వెంటనే విడుదల చేయాల డి ఏ లు పెండింగ్ పెట్టకుండా ఇవ్వాలి.ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దశలవరి ఆందోళనలో అక్టోబర్ 31 వరకు కొనసాగిస్తాం.అప్పటికి ప్రభుత్వం దిది రాకపోతే పోరాటానికి సిద్ధమవుతాం. అవసరమైతే నిరవధిక సమ్మెకు దిగుతాం.నవంబర్ నెల నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తాం.160 ఉద్యోగ సంఘాల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయి. జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ డానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించాలన్నారు.జీతం కోసం ఎదురుచూసే పరిస్థితిలో ఉద్యోగులు దిగజారడం బాధాకరమని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమ వారి భద్రతపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షుడు కుసుమంచి కృష్ణాజి, వివిధ శాఖల గ్రూప్ వన్ అధికారుల నుంచి నాలుగో తరగతి ఉద్యోగుల వరకు పాల్గొన్నారు

# బాధితులకు న్యాయం జరిగేలా వాదనలు వినిపించండి

## – ఉత్తరాంధ్ర జిల్లాల పీపీల రివ్యూ మీటింగ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): న్యాయం కోసం వచ్చిన బాధితులు అందరికీ న్యాయం జరిగేలా వాదనలు వినిపించాలని డిఓపి జల్ల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సమావేశంలో మూడు జిల్లాలకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, డి డి ఓ పిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఓపి జల్ల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బాధితులు అందరికీ కూడా న్యాయం చేసే విధంగా వాదించాలని చెప్పి సూచనలు ఇవ్వడం జరిగింది. ఆయనతోపాటు పాల్గొన్న హైకోర్టు పీపీ వై.నాగిరెడ్డి, అడిషనల్ పీపీ దుష్యంత్ రెడ్డి, పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి డి ఓ పి ఎం శైలజ, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాంద్రేగుల జగదీశ్వరరావు, పోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ, ఎస్సీ ఎస్టీ కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి వి ఆర్ మూర్తి, హైకోర్టు అసిస్టెంట్ పీపీ ఎం శ్రావణ్ కుమార్, సెకండ్ డి జే పీ పి పాపారావు, మూడు జిల్లాలకు చెందిన పీపీ లు అందరూ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

## – సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి. కోటేశ్వరరావు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 4వ జోన్, 34వ వార్డు కొబ్బరితోట వద్ద పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించారు. హాస్పటలలో గల మౌలిక వసతుల వివరాలను డిఏంఓహెచ్ ను అడిగి తెలుసుకున్నారు. హాస్పటలకు ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, పడకలు ఎన్ని ఉన్నాయి.., మందుల వివరాలు, చికిత్స అందించే విధానం, ఎంతమంది వైద్యులు, ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 33వ వార్డు వెంకటేశ్వర మెట్ట సచివాలయం నెంబర్ 218ని సందర్శించి కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు దగ్గరగా సేవలు అందిస్తున్నారని, అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వర్యం చేయకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సచివాలయ పరిధిలో ఎంత మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని, వాలంటీర్ల పోస్టులు ఏమైనా ఖాళీలు ఉన్నాయా అని ఆరా తీశారు. సర్వీస్ రిక్వెస్టు ఆలసత్వం వహించకుండా నిర్ణీత సమయానికే పరిష్కరించాలని, ప్రతి నెల వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానం, డోర్ టు డోర్ చెత్త సేకరించే విధానం, సర్వీస్ ఛార్జీలు వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాసరావు, వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు, డిఏంఓహెచ్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, డిపిఓ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ భేటీ..

తాను సమావేశానికి రాలేనని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తెలంగాణ సీఎం కేసీఆర్తెలిపారు. నిధుల కేటాయింపు విషయంలో పంజాబ్పై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ సమావేశానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనారోగ్య కారణాల రీత్యా నీతి ఆయోగ్ సమావేశానికి రావట్లేదని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ప్రకటించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సింగపూర్, జపాన్ పర్యటనలో ఉన్నారు. దీంతో ఆయన కూడా నేటి సమావేశానికి హాజరుకాలేకపోతున్నారు. కర్ణాటకలో నేడు కేబినెట్ విస్తరణ జరిగింది. దీంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిల్లీకి రాలేకపోయారు. ఇక, కేరళ సీఎం పినరయి విజయన్ కూడా ఈ భేటీకి రాలేనని ప్రకటించారు. అయితే అందుకు గల కారణాలను ఆయన వెల్లడించలేదు.

దిల్లీలోని ప్రగతి మైదాన్లో గల కన్వెన్షన్ సెంటర్లో ప్రధాని మోదీ అధ్యక్షతన నీతీ ఆయోగ్ పాలక మండలి ఎనిమిదో సమావేశం మొదలైంది. 'వికసిత్ భారత్ ఏ 2047' అనే థీమ్తో నిర్వహిస్తున్న ఈ భేటీలో.. 2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా.. ఆరోగ్యం, నైపుణ్యాల అభివృద్ధి, మహిళా సాధికారత, మౌలికసదుపాయల వృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, నారాయణ్ రాణె, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# కేంద్ర జలశక్తి మంత్రితో సీఎం జగన్ భేటీ

40 నిమిషాలు భేటీ అయ్యారు. నాడు నేడు పథకం ద్వారా విద్య, ఆరోగ్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చును క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (మూలధన పెట్టుబడి)గా భావించి ప్రత్యేక సాయం వర్తింప చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

# 29న జిఎస్ఎల్వి -ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం

అనంతరం 18 నిమిషాల నుండి 19 నిమిషాల మధ్య సమయంలో ఎన్ వి ఎస్ -01 ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్షకు చేర్చడం జరుగుతుంది. ఈ ఉపగ్రహం 12 సంవత్సరాల పాటు సేవలు అందించే విదంగా ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించి ఉన్నారు.గతంలో ప్రయోగించి ఉన్న నేవిగేషన్ ఉపగ్రహాలకన్నా అత్యంత అధునాతన సాంకేతిక పరికరాలను ఈ ఉపగ్రహంలో పొందుపరచడం జరిగింది.

# రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటా

ప్రపంచానికి చాటి చెప్పారు. ఆయన వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సి ఉంది" అని చంద్రబాబు అన్నారు.

2వేల నోట్లన్నీ జగన్ దగ్గరే ఉన్నాయి

వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఓ కురుక్షేత్ర సంగ్రామం. కౌరవుల్ని ఓడించి మళ్లీ గౌరవ సభ నిర్మిద్దాం. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సైకిల్ సిద్ధంగా ఉంది. రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. ఆ రాయి పేదలకు తగలకుండా అడ్డం పడతాం. పేదల సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధికి ఏం చేయాలో తెదేపాకు తెలుసు. సంపద సృష్టిస్తాం.. పేదలకు పంచుతాం. స్కాముల్లో మాస్టర్ మైండ్ జగన్. ?2వేల నోట్లన్నీ జగన్ దగ్గరే ఉన్నాయి. పెద్ద నోట్ల రద్దుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అవన్నీ డ్రామాలే..

"వైకాపా విధ్వంసం సమాజానికే పెను ప్రమాదంగా మారింది. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ ఓట్లు వేయించుకున్నారు. దేశంలోనే పేదలు ఎక్కువ ఉన్న రాష్ట్రం ఏపీ. అందరు సీఎంల కంటే ధనిక ముఖ్యమంత్రి జగన్. ఏపీలో సంపద దోపిడీ ఎక్కువ.. ధరల బాదుడు ఎక్కువే. స్కాముల్లో మాస్టర్ మైండ్ జగన్. నాలుగేళ్లలో జగన్ చేసిన అవినీతి రూ.2.27 లక్షల కోట్లు. 3 రాజధానులంటూ.. అసలు రాజధానే లేకుండా చేశారు. కోడికత్తి డ్రామా.. మద్య నిషేదం వంటివన్నీ డ్రామాలే. " అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

# ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతంచేయాలి

జీడీపీలో 14శాతంగా ఉంది. భారతీయ ఉత్పత్తులు ప్రపంచస్థాయిలో పోటీపడేందుకు ఇది ప్రతిబంధకంగా మారింది. అమెరికాలో చూసుకుంటే లాజిస్టిక్స్ ఖర్చు కేవలం 7.5శాతానికే పరిమితం అయ్యింది. గడచిన తొమ్మిదేళ్లలో సరకు రవాణా కారిడార్లు, జాతీయ రహదారులపై ప్రభుత్వం ప్రశంసనీయరీతిలో వ్యవయం చేస్తోంది. మనం ఆశించిన ఫలితాలను సాధించడానికి దీన్ని కొనసాగించడం చాలా అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోర్టు ఆధారిత అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో కొత్తగా 4 కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులోని ఓర్వకల్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది. విశాఖపట్నంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా PPP పద్ధతిలో నిర్మిస్తోంది. దేశ GDPలో తయారీ మరియు సేవల రంగం వాటా 85 శాతం దాటినప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం నెరవేరుతుంది. రెండు రంగాల ప్రపంచ సగటు వాటా 91.5%. ఈ లక్ష్యాన్ని సాధించడానికి వ్యవసాయం, పెట్టుబడులు రెండింటికి సంబంధించిన అంశాలపై అత్యంత దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. ఆహారరంగంలో స్వయం సమృద్ధిని సాధించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం చాలా అవసరం. తయారీ మరియు సేవల రంగాల వాటా పెరుగుదలను సాధించడానికి పెట్టుబడులు చాలా అవసరం, దీనికి అనుకూలమైన వ్యాపార వాతావరణం తప్పనిసరి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత మూడేళ్లుగా వరుసగా దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇంకా, మేము వ్యాపారస్తులకు అత్యంత అనుకూలంగా అనుమతులు సహా తదితర విధానాలను సరళీకృతం చేశాం. వాడుకలో లేని చట్టపరమైన నిబంధనలను సవరించాము, రద్దు చేసాం. విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023కి అద్భుతమైన స్పందన లభించించింది. రూ. 13 లక్షల కోట్లు భారీ పెట్టుబడులకు వివిధ సంస్థలు, కంపెనీలు ముందుకు వచ్చాయి. దీనివల్ల దాదాపు 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పాటవుతున్నాయి. ప్రజారోగ్యం, పౌష్టికాహారం కూడా చాలా ముఖ్యమని నేను గట్టిగా చెప్పదలచుకున్నాను. పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, పెరుగుతున్న NCD (సంక్రమించని దీర్ఘకాలిక వ్యాధుల)ల భారం గురించి మనం తెలుసుకోవాలి. హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం వంటి అనారోగ్యాలకు సమయానికి చికిత్స అందించకపోతే తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. టెరిషరీ హెల్త్కేర్ పేరిట అతిపెద్ద భారానికి దారితీస్తుంది. అందుకనే దీనిపై ఎక్కువగా శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఉంది. హెల్త్కేర్ మేనేజ్మెంట్, పౌష్టికాహారంపై అత్యంత శ్రద్ధపెట్టాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10,592 గ్రామ, వార్డు క్లినిక్లను ఏర్పాటు చేసింది, ఇందులో ఒక మిడ్-లెవల్ హెల్త్ ప్రొవైడర్ మరియు ఒక ANMను, ఆశావర్కర్లను అందుబాటులో ఉంచాం. ప్రతి విలేజ్, వార్డు క్లినిక్లో 105 రకాల అవసరమైన మందులు, 14 రకాల డయాగ్నస్టిక్స్ అందుబాటులో ఉన్నాయి. గత రెండున్నర సంవత్సరాల కాలంలో, రాష్ట్రంలో 48,639 మంది వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని నియమించింది, విలేజ్ క్లినిక్ల నుండి బోధనాసుపత్రుల వరకు అవసరమైన సంఖ్యలో వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్ ఉండేలా చూసుకున్నాం. జీవనశైలిలో వచ్చిన మార్పులు కారణంగా వచ్చే వ్యాధుల సమస్యలను సమర్థవంతంగా స్క్రీనింగ్ చేయడం, గుర్తించడం, నిర్ధారించడం, ట్రాక్ చేయడం, చికిత్స చేయడం ద్వారా విజయవంతంగా వాటిని నివారించవచ్చని మేం ప్రగాఢంగా నమ్ముతున్నాం. నైపుణ్యాభివృద్ధికి అన్నది మరొక కీలక అంశం. జర్మనీ వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలు ఈ అంశంలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయయి. తగ్గుతున్న జననాల రేటు కారణంగా, ఆ దేశాలు చివరికి శ్రామికశక్తి కొరతను ఎదుర్కొంటాయి. పని చేసే వయస్సున్న జనాభా విషయంలో తీవ్ర కొరతను ఎదుర్కొంటున్నాయి. అదృష్టవశాత్తూ, దేశ జనాభాలో అధిక భాగం పనిచేసే వయస్సున్న వారే ఉన్నారు. ఇది దేశానికి అత్యంత ప్రయోజనకరం.

**IN THE HONOURABLE DISTRICT CONSUMER COMMISSION -1 AT VISAKHAPATNAM**

**I.A.NO. 97 OF 2023 IN C.C. NO. 199 OF 2022**

BETWEEN:

Sri. Garimella Venkateswarulu son of Krishnamurthy, Hindu, aged years, residing at D.No.49-35-36, Akkayyapalem, Visakhapatnam, Petitioner/Complainant.

And:

1.Swarangi Aruna Kumari w/o Bhaskar, Hindu, aged years, residing at Flats 501 &502 Arun Bhaskar Nilayam, Yendada, beside Petrol bunk, Visakhapatnam.

2.Swarangi Bhaskar son of S.Ramachandra Rao Hindu, aged years, residing at Flats 501 &502 Arun Bhaskar Nilayam, Yendada, beside Petrol bunk, Visakhapatnam.

--- Respondents/ OPP.PARTIES

3.M/s.Aruna Constructions represented by its Proprietor Smt. Swarangi Aruna Kumari wife of Sri Bhaskar, having office at Flat Nos. 501 &502, Aruna Bhaskar Nilayam, Yendada, beside Petrol bunk, Visakhapatnam, Proposed Party

**Proposed party:**

M/s.Aruna Constructions represented by its Proprietor Smt. Swarangi Aruna Kumari wife of Sri Bhaskar, having office at Flat Nos. 501&502, Aruna Bhaskar Nilayam, Yendada, beside Petrol bunk, Visakhapatnam

**PUBLICATION/ NOTICE**

Please take notice that the above numbered consumer case was filed by the complainant against you a) To Deliver the complainant's share Two flats which were not yet delivered till date b) To pay Rs.8,00,000/- towards compensation for loss caused to the complainant mental agony & harassment caused to the complainant by the opposite parties. c) To pay 24% interest on value of the Two flats to the complaint and for costs of the complaint, advocate fees, transport for wandering around the offices etc., Rs.7,00,000/-and d) To grant such other relief or reliefs.

The same stands posted for your notice and appearance, on 12.06.2023 at 10.30 a.m. and to file objections/claim what so ever, in person or through Advocate, failing which, the Hon ble Consumer Commission, Visakhapatnam, will decided the matter in your absence.

(BY ORDER OF THE HONOURBALE CONSSUMER COMMISSION -1)

**D. ARUNA KUMARI**
**BHAMIDIPATAI RAMESH BABU**
**B.G.L.JYOTHIRMAI**
Advocates
D.No.11-49/14, Ayyapanagar,
Kommadi Junction,
Near N.H-5, Madhurawada Post,
Visakhapatnam-530048.
**Cell No: 9849234984.**

**PUBLIC NOTICE**

Under the instructions of my Client Mr.Tikam Ram Chowdary S/o Ram Chowdary, resident of D.No.46-9-5, Kuppili Street, Dondaparthi, Visakhapatnam.

That my Client intends to purchase the below mentioned schedule property from the proposed Vendor Surisetti Venkata Naga Soma Sekhar, S/o Venkata Narayana, D.No. 31-19-53, Venkateswara Metta, Visakhapatnam. That the proposed Vendor originally purchased the below mentioned schedule property under a regd. Gift Settlement Deed No-359/2008.

Therefore, this Public Notice is issued to all, that anybody has claim, right, title or interest (or) any objection over the below schedule property, they shall come forward with documentary proof within SEVEN (7) DAYS from the date of this Notice to the undersigned, else it shall be deemed that there are no claims, right, title or interest (or) objections over the below mentioned schedule property, and the transaction will be proceeded with. The claims / objections received after the above said time, shall not be taken into consideration and will not bind over my client s right to be acquired over the below mentioned schedule property.

**SCHEDULE**

All that a site measuring an extent of 76.61 s.y. ( Item No-1 : 57.61 + 19 Item No-2 ) together with RCC house, bearing D.No:49-1-18, Assessment No-52008, Electricity Service Connection No-51903, covered by Survey No-26 of Resapuvanipalem Revenue Village ( as per the Town Surveyor Report, vide C.A.No-3362/021519/07/CP, dt:14-12-2007), within the limits of GVMC & **Sub-Registrar, VISAKHAPATNAM,** bounded by:

**Boundaries of Item No-1: (57.61 s.y.)**
EAST - Item No-2
SOUTH - Joint Wall between this property & property of Mall Anuradha
WEST - 60 feet wide road
NORTH - Joint Wall between this property & property of Malla Anuradha

**Boundaries of Item No-2 : (19 s.y. being an UDS of 1/3rd share out of an extent of 57 s.y.)**
EAST - Joint Wall between property of Surisetty Jagannadharao & property of C.Sada Siva Reddy
SOUTH - property sold by B.Jagannadharao
WEST - 60 feet wide road
NORTH - Joint Wall between property of Malla Anuradha & property of Surisetty Kondalarao

**AMALAVATHI PONNADA**
**Advocate**
Flat No-301, Sreevarshini Ananda Nilayam,
Kurmannapalem, VISAKHAPATNAM.
Mobile : 9966632416 - 965224745

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**

**G.W.O.P. 6/2023**

Between:

Sri K.Ramakrishna Rao ...Petitioner

And

Nil ...Respondent

**జనరల్ నోటీసు**

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, పై నెంబరు కేసు, యిందలి మైనరు "కలగన సంవిక" పేరున ఉన్న స్థిరాస్తిని మైనరు తరుపున తన Father యిందలి పిటిషన్ను అమ్ముటకు శ్రీ కోర్టు వారి అనుమతి కోరుచూ సదరు కేసును దాఖలు చేసియున్నారు. కాగా సదరు కేసు **తేది 05-07-2023కి** వాయిదా అయివున్నది. కావున సదరు పిటిషన్ను పై ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరముగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల **తేది 05-07-2023న ఉ॥గం॥ 10:30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగునని తెలియజేయడమైనది.

**SCHEDULE PROPERTY**

All that part and parcel of the site measuring an extent of 47.53 Sq.yards being undivided and unspecified share out of the total extent of 232.33 Sq.yards out of the total extent of 566.66 Sq.yards together with residential unit bearing Flat No.FF-2 with a plinth area of 985 Sft (including common areas and balconies) in the first floor including car parking in stilt floor measuring 60 Sft of Sri Sai Lendi Vanam D.No.58-22-35/E House Tax Asst. No.1100005/61741, Electricity Service Connection No.1163242151008803 bearing Plot No.25 situated in Susarla Colony area covered by Old S.No.23/B3 Present Survey No.1/1B Part of Butchirajupalem Village area, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Gopalapatnam SRO limits, Visakhapatnam.

**Total Property Boundaries:** **East :** H.P. Gas godown in D.No. 58-1-290/1, **South :** Satyaraju Residency D.No.58-22-35 in Plot No.24, **West:** 20 feet Road, **North:** D.A.V. Public School in D.No. 58-22-34/2.

**Flat No.FF-2 in First Floor:** **East :** Flat No.FF-3, **South :** Open Setback space, **West:** Open space and staircase, **North:** Common corridor

**(By Order of the Hon'ble Court)**
**(BVR MURTHY) BABU**
**Advocate**
**Visakhapatnam**
**Cell : 9849124102,**
**9989154154**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S. 1130/2022**

**Between :**
**State Bank of India, RACPC-1,** SAR Wing,
A.O. Balaji Nagar, Siripuram, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And
**Sateesh Kumar Mandava** and another Defendands

**SUMMONS**

To,

**D-1: Sateesh Kumar Mandava,** S/o. Sai Prasad,Hindu, aged 50 years, R/at Flat No.103, Sri Sai Brundavanam Apartments, Poranki, Side of Krishnaveni Compound, Penamaluru Mandal, Krishna District-521139 and also Flat No.301, Dhulipalla Arcade, Zion School Road, Near HP Gas Company, Vijayawada-520004.

**D-2: Cherukuri Sesha Sai,** S/o. Varaprasad, Hindu, aged 59 years, R/at D.No.1-82-14/5, M.V.P. Colony, Sector-3, Opp. Laddu Gopal Sweet Shop, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **19-07-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon ble Court either in person or through duly instructed Advocate on **19-07-2023 at 10:30 A.M** in the above Court to answer all material que tions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon ble Court)
**K.VEDAVATHI,**
Advocate
Visakhapatnam.
**Cell: 7396518669.**

## రాష్ట్ర ఎస్‌సి కమిషన్ విక్టర్ ప్రసాద్ ను కలిసిన జై భీమ్ యూత్ ఐక్య సంఘాలు



గాజువాక (విజయభాను న్యూస్ ): ఆంధ్ర రాష్ట్ర ఎస్. సి కమిషన్ చైర్మన్ ఎం. విక్టరీ ప్రసాద్ ను పారిశ్రామిక ప్రాంత జై భీమ్ యూత్ ఐక్య సంఘాలు నగరంలో అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల తో సన్మానిచ్చారు. అనంతరం స్థానికంగా దళితుల పై జరుగుతున్న దాడుల గురించి వివరిస్తూ పోలీస్ లు అట్రాసిటీ కేసులను నీరు కారుతున్నారని స్టేషన్ బెయిల్ ఇచ్చి ముద్దాయిలకు అండగా నిలుస్తున్నారని స్థానికంగా నిరుద్యోగుల ఉపాధి విషయంలో, ఇళ్ల స్థలాల పంపిణీ విషయం లో నాయకులు తమ వర్గం వారిపై మొగ్గు చూపిస్తు దళితుల పై కుల వివక్షత చూపిస్తున్నారని ఆయనకు వివారుంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కాకర రమణ, స్పందన బాబురావు, కింతాడ రాజశేఖర్, అనపర్తి సైదా సుదర్శన్, తాంతటి సంపత్, ములగాధ కనకరాజు, మూర్ధాని త్రినాథ్, బడుగు భీంజీ, సిధార్ధ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి - బీజేపీ నేత కేఎన్ఆర్




**గాజువాక (విజయభాను న్యూస్) :** వుడా కాలనీ డబల్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు భక్తులకు పాదచార్లకు మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గత ఎనిమిది సంత్సరాలుగా రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నారని అన్నారు. వేసవికాలంలో ఎంతో మంది దాహం తీరుస్తున్న సంస్థ ప్రతినిధి సురేష్ రెడ్డిని అభినందించారు. ఈరోజు మజ్జిగ అయ్యే ఖర్చు తన తరఫున ఇస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జాగారపు శ్రీను ,జిలకర భువనేశ్వరి ,గూటూరు. శంకరరావు, రాజశేఖర్ ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

**I, Pramila Rani Gurugubelli, W/o. Nagabhushana Rao, Gurugubelli, Presently residing at Flat No.423, Lansum Greens, Kalinganagar, Madhavadhara, Visakhapatnam-530007 (AP) have changed my name to PRAMEELA RANI GURUGUBELLI. Henceforth, Iam being called as PRAMEELA RANI GURUGUBELLI W/o. NAGABHUSHANA RAO GURUBUBELLI Vide affidavit No.1669 Dated 27-05-2023 sworn before the Notary Shri J Santharatnam, Visakhapatnam.**

## నేడు విద్యుత్ కు అంతరాయం

భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : 11కె.వి దాక మర్రి వాటర్ వర్క్స్, 11కె.వి అన్నవరం ఫీడర్లు మరమ్మత్తుల నిర్వహణను చేపట్టడం వలన బాలాజీనగర్, అవంతి కాలేజ్ ,దివీస్ పంప్ హౌస్, ఓక్రిడ్జ్ స్కూల్, అన్నవరం,పాతపాలెం,జీరుపాలెం, పెదనాగమయ్యపాలెం ,చిన నాగమయ్య పాలెం, కొసనివానిపాలెం,ఆశిపాలెం ప్రాంతాలలో ఆదివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందనీ, ప్రజలు సహకరించాలనీ చిట్టివలస ఎపిఈపిడిసిఎల్ కార్యనిర్వాహక ఇంజ నీర్ జాగ రపు రాము ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు రారవే శత సాహితీ సంబరం



గార రంగనాథం

రాజాం (విజయభాను న్యూస్) : రాజాంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాల వద్ద ఆదివారం రాజాం రచయితల వేదిక శతసాహితీ సమావేశ సంబరం జరుగనుందని రారవే నిర్వాహకులు గార రంగనాథం శనివారం తెలిపారు. 2015లో ఏర్పడిన రాజాం రచయితల వేదిక ప్రతీ నెల చివరి ఆదివారం ఒక సాహితీ సమావేశం నిర్వహించి, కవులను, రచయితలను, రచనలను సమాజానికి పరిచయం చేస్తూ వస్తుంది. ప్రతీ ఏడాది వార్షికోత్సవం రోజున కొత్త పుస్తకాలు ఆవిష్కరిస్తుంది. ఎనిమిదేళ్లు విశేష సాహితీ సేవలను అందించిన రారవే ఏర్పడి వంద నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో శతసాహితీ సమావేశ సంబరం నిర్వహిస్తున్నట్లు రారావే సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా గార రంగనాథం రచించిన సూక్తి రత్నమంజరి పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉదయం 9 గంటలకు ఈకార్యక్రమం ప్రారంభం కానుంది. భాషా ప్రవీణ్ ఒమ్మి రమణమూర్తి, ఏపీ సాహితీ స్రవంతి కార్యదర్శి చీకటి దివాకర్, భాషా ప్రవీణ్ తనికెళ్ల లక్ష్మీనారాయణమూర్తి, తురంగి విశ్వనాథం తదితరులు, సాహితీవేత్తలు ఈకార్యక్రమానికి హాజరుకానున్నారు.

## వివాహిత అదృశ్యం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి మండలం, ఎగువపేట కు చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందనీ పోలీసులు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. ఎగువ పేట లో నివాసంఉంటున్న ఆటో డ్రైవర్ గా చేస్తున్న పీరుపిల్లి కొండ భార్య పీరుపిల్లి పద్మ ఈనెల 21 న తన పిల్లల విషయంపై తన భర్త కొండ తో గొడవపడింది. అయితే ఈనెల 22 న పీరుపిల్లి కొండ విధులు ముగించుకుని ఇంటికి వచ్చి చూసేసరికి పద్మ ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా కూడా ఎక్కడ కూడా కనబడలేదు. శుక్రవారం భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. పీరుపిల్లి కొండ ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్మాణానికి విరాళం అందించిన వైస్ ఎంపీపీ బూస



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో రజకుల కాలనీ వద్దను నిర్మాణం జరుగుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి పరవాడ వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు 5000/ ఐదు వేల రూపాయలు తమవంతు సాయంగా విరాళం అందజేశారు... ఈ సందర్భంగా శనివారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళము మొత్తాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో లాలం అప్పల నాయుడు, సమ్మంగి సోమేశ్వరరావు, ఓలిశెట్టి అప్పలరాజు, కణితి చిన సోమేశ్వర రావు, సమ్మంగి అప్పారావు, ఈరుగుల లక్ష్మీ ప్రసాద్, కిలపర్తి అప్పలనాయుడు,పిడిమి తాతాబాబు తదితరులు పాల్గొన్నారు.



రాజమండ్రిలో జరుగుతున్న మహానాడులో రక్తదానం చేసిన విశాఖపట్నం జీవీఎంసీ 29వ వార్డు తెలుగుదేశం కార్యకర్త బోర అప్పల సూర్యారావు(అశోక్ రెడ్డి)ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిటీ కార్యదర్శి బోట్ట పరదేశి యాదవ్ ఆధ్వర్యంలో రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినయ్ నమ్మి వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు. గత 19 సంవత్సరాలుగా ఎన్టీఆర్ వర్ధంతి జయంతి సందర్భంగా రక్తదానం చేస్తున్న బోర సూర్యారావు ను ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో కే.రాజేంద్ర కుమార్ అభినందించారు.

## మహానాడుకు తరలివెల్లిన టీడీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ మహానాడు పండగ కు మండల నగల తెదేశం పార్టీ నాయకులు టిడిపి శ్రేణులు తండోప తండాలుగా బయలుదేరి వెళ్లారు.. ముందుగా మాజీ ఎంపీపీమాసవరపు అప్పల నాయుడు మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బొండా తాతారావు (మాజీ సర్పంచ్), సారిపల్లి జోగి నాయుడు (మాజీ ఎంపీటీసీ), కలిదిండి రామ కృష్ణ రాజు, (సీనియర్ టిడిపి నాయుకులు), కూంద్రపు శ్రీనివాస్ (వైస్ సర్పంచ్), పైల వరలక్ష్మి) మహిళా అధ్యక్షురాలు), పైలా అప్పల నాయుడు,పైలా కుమారి (నియోజక వర్గం మహిళా సెక్రెటరీ), జాజుల చిన్నా రావు, గుండా వెంకటేష్, శివలంక గౌతమ్, ముప్పల సింహాచలం ,నంబారి రమణ, గౌరుసు అప్పల రాజు, మొల్లి బాలాజీ మరియు మహనాడు కు తరలిన పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం

### 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డులో పరిధిలో వెలంపేట ప్రాంతంలో ఎక్స్ కార్పొరేటర్ గుల్లిపిల్లి ఆనందరావు వీధి రోడ్లన్నీ పాడైపోయానని ఆ ప్రాంత ప్రజలందరూ తెలియజేయగా వెంటనే సమస్యని జీవీఎంసీ కార్పొరేటర్ భాస్కర రావు చొరవ తీసుకొని ఆ రోడ్లన్నీ కూడా శాశ్వతంగా ఉండేలా ఏ ఇబ్బంది పడకుండా సిమెంట్ రోడ్డు దగ్గరుండి మరి వేయించడం జరిగింది ఆ ప్రాంత ప్రజలందరూ సమస్యను శాశ్వత పరిష్కారం చేయడంతో వారందరూ కూడా ఆనందం వ్యక్తం చేశారు ఇక కార్యక్రమంలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తేజ వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ అలాగే 35వ వార్డ్ ఎమినిటీస్ సెక్రెటరీ స్ 35 వ వార్డ్ వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీశంకర్ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త కంటిపిల్లి వరలక్ష్మి కే రూపవతి 35వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కన్వీనర్లు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో...

ప్రజాస్వామ్యం, పౌరస్వేచ్ఛ, పౌరహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం సుద్దులు చెప్పే అమెరికాలో ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో పడింది. టెక్సాస్‌లో ఇటీవల ఓ ఉన్మాది జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిదిమందిలో తెలుగు యువతి ఐశ్వర్య కూడా ఉండటం బాధాకరం.

ప్రపంచ జనాభాలో అమెరికా వాటా ఐదు శాతం. కానీ, ప్రపంచంలో ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల్లో సగభాగం ఆ దేశంలోనే ఉంటాయి. ఏటా ఉన్మాదులు తుపాకులతో రెచ్చిపోతున్న ఘటనల్లో మూడో వంతు అమెరికాలోనే చోటుచేసుకుంటున్నాయి. కాల్పుల ఘటనల్లో మరణిస్తున్న వారినీ, తుపాకులతో కాల్చుకున్న వారిని కలిపి లెక్కిస్తే ఏటా 40,620 మంది ప్రాణాలు కోల్పోతున్నారని గత ఏడాది ఒక నివేదిక తెలిపింది. అంటే రోజూ సగటున 110 మంది తుపాకులకు ప్రాణాలు కోల్పోతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్‌లో ఎటువైపు నుంచి ఏ ఉన్మాది కాల్చిచంపుతాడో, ఏ టీనేజర్ గుళ్ల వర్షం కురిపిస్తాడో అన్న ఆందోళనలోనే జనం బిక్కుబిక్కుమని గడపాలి. ఈ ఏడాది ఇప్పటివరకూ 202 మాస్ షూటింగ్ ఘటనలు జరిగాయి. తొలి మూడు నెలల్లోనే కాల్పుల వల్ల ఏడు వేలమందికిపైగా మరణించారు. టెక్సాస్‌లోనే 41 ఘటనలు జరిగాయి. ఈ ప్రాంతంలో వలసదారులు ఎక్కువగా ఉంటారు. ఇదే ప్రాంతంలోని పాఠశాలలో గత ఏడాది టీనేజర్ జరిపిన కాల్పుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆయుధాలు నియంత్రించే చట్టం తేవాలని, ప్రమాదకర ఆయుధాలపై నిషేధం విధించాలని అమెరికా అధ్యక్షుడు తాజాగా కాంగ్రెస్‌ను కోరడం కంటితుడుపు చర్యే! ప్రపంచంలోనే అత్యంత హింసాత్మక దేశంగా అమెరికా అవతరించడానికి ప్రధాన కారణం అక్కడి పెట్టుబడిదారుల అత్యాశ, శ్వేత జాతి దురహంకార వాదం. 2016లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, పలువురు రిపబ్లికన్ సెనెట్ అభ్యర్థులకు 50 మిలియన్ డాలర్లకుపైగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఖర్చు చేసింది. ప్రభుత్వాల విధానాలను, రాజకీయాలను తుపాకులే నిర్దేశిస్తుండటమే తుపాకుల సంస్కృతికి ఆజ్యం పోస్తోంది. గత ఏడాది వరుసగా వర్జీనియా, కొలరాడో, ఇల్లినాయిస్, టెక్సాస్, న్యూయార్క్, ఒక్లహామా తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా కాల్పుల ఘటనలు జరగడంతో తుపాకుల కొనుగోలుపై పరిమితస్థాయి సంస్కరణలు తీసుకురావాలని సెనెట్‌లో ఒప్పందం కుదిరింది. మూడు దశాబ్దాల్లో తొలిసారి ఈ అంశంపై చర్చ సాగుతుండగానే, న్యూయార్క్ తుపాకుల చట్టాన్ని కొట్టేస్తూ ఆత్మరక్షణ కోసం తుపాకులు కలిగి ఉండటం ప్రాథమిక హక్కని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

తుపాకీ ఉండటం ఆత్మరక్షణకు తప్పనిసరని, హోదాకు, గౌరవానికి చిహ్నమని ప్రజలు భావించేలా ఇక్కడి తుపాకీ పరిశ్రమ చేయగలిగింది. అమెరికాలో పౌరుల వద్ద 39 కోట్ల తుపాకులు చలామణిలో ఉన్నాయని, ప్రతి వందమంది పౌరుల వద్ద సగటున 120 తుపాకులు ఉన్నాయని 2018లో స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధనా సంస్థ పేర్కొంది. అమెరికాలో ఏ రాష్ట్రంలోనూ తుపాకుల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు లేవు. విచ్చలవిడిగా జరుగుతున్న కాల్పుల ఘటనలను నిరోధించడానికి పౌరుల వద్ద మరిన్ని తుపాకులు ఉండటమే పరిష్కారమని జాతీయ రైఫిల్ అసోసియేషన్ ప్రచారం చేస్తోంది. బ్రిటన్, స్వీడన్, జర్మనీ, బెల్జియం, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో తుపాకులపై నియంత్రణ పెట్టినా అమెరికా బుద్ధి మారడం లేదు.

మరోవైపు పేద, ధనిక అంతరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. శ్వేత జాతి దురహంకారం, ఇతర మతాలు, విదేశీ వలసదారులు, నల్లజాతీయులపై ద్వేషం, డబ్బు సంపాదన ఒక్కటే జీవితం అని బోధించే పెట్టుబడిదారీతత్వం... ఇవన్నీ గన్ కల్చర్‌కు దోహదపడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆ దేశంలో ఇప్పటికీ పేదరికం, సామాజిక అసమానతలు, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్న వారు, అశాంతితో ఉన్నవారు ఎందరో ఉన్నారు. నల్లజాతీయులు, మెక్సికన్లు, ఇస్తానియన్లు.. ఇలా ఎందరో అధ్వానమైన జీవితం గడుపుతున్నారు. అక్కడ చదువుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్తున్న మన పౌరులు కూడా తూటాలకు బలవుతున్నారు. అమెరికన్ సమాజంలో తుపాకీ సంస్కృతిని తుదముట్టించాలి.

## సమాచార శాఖ డిఐపిఆర్‌ఓ నాగార్జున బాధ్యతల స్వీకరణ



కాకినాడ, మే 26: కాకినాడ జిల్లా డీఐపీఆర్‌వోగా డి నాగార్జున్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ హోదాతో పశ్చిమగోదావరి జిల్లా డీఐపీఆర్‌వోగా పనిచేసిన ఆయన డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతిపై కాకినాడ జిల్లా డీఐపీఆర్‌వోగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న బి పూర్ణచంద్రరావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఐపీఆర్‌వో డి నాగార్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని జిల్లా ప్రజలకు చేరవేసేందుకు, అదే విధంగా ప్రజల అభిప్రాయాలను, ఆకాంక్షలను ప్రభుత్వానికి సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా తెలియజేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. మీడియా సంస్థలు, ప్రతినిధులకు ప్రభుత్వ పరమైన సంక్షేమాలు సమగ్రంగా అందేలా కృషిచేస్తానన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున్‌కు ఏఈఐఈ సి బాబూరావు, డివిజనల్ పీఆర్‌వో పి రవి, ఏపీఆర్‌వో కె రవి, ఏవీఎస్ జి ధర్మరాజు, ఏఐఈ పీఎస్‌ఆర్‌ఎన్ సిద్ధాంతి, జూనియర్ అసిస్టెంట్ ఎం కృష్ణవేణి, టైపిస్ట్ జి స్వరాజ్య కుమారి, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు.

# నూతన పార్లమెంటు భవనంతో భారత ప్రజాస్వామ్యానికి కొత్త బలం

## - ప్రజాస్వామ్యానికి ఆలయం పార్లమెంటు

**- ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి**





అమరావతి (విజయభాను న్యూస్) : నూతన పార్లమెంటు భవనంతో భారత ప్రజాస్వామ్యానికి కొత్త బలం వచ్చి చేకూరుతుందని, పార్లమెంటు ప్రజాస్వామ్యానికి ఆలయమని రాజ్యసభ సభ్యులు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా వేదికగా ఈ అంశానికి సంబందించి అనేక విషయాలు వెల్లడించారు.

అలాగే భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో 2023 మే 28 ఆదివారం మరచిపోలేని రోజుగా మిగిలిపోతుందని, 1927 నుంచి ఉపయోగిస్తున్న ప్రస్తుత పార్లమెంటు భవనం పక్కనే నిర్మించిన కొత్త సన్సద్ భవన్ ప్రారంభమౌతున్న సందర్భం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆహ్వానంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తున్న ఈ కొత్త విశాల, అధునాతన భవంతి భావి తరాలు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 2020 డిసెంబర్ 10న మొదలైన ఈ త్రిభుజాకార భవనం నిర్మాణం 2023 మే 20న పూర్తయింది. ఆదివారం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. బ్రిటిష్ వారి హయాంలో పాత సన్సద్ భవన్ నిర్మాణానికి దాదాపు ఆరేళ్లు పట్టిందని, కొత్త భవనం నిర్మాణం రికార్డు స్థాయిలో మూడేళ్ల లోపే పూర్తయిందని తెలిపారు. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా 65 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో కొత్త భవనం నిర్మించారు. గతంలో చేసిన రాజ్యాంగ సవరణ చట్టం వల్ల 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల సేకరణ ప్రాతిపదికగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని అన్నారు. అప్పుడు పెరిగే పార్లమెంటు సభ్యుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని కొత్త భవనాన్ని ఎక్కువ మంది కూర్చుని విధులు నిర్వర్తించే విధంగా మరింత విశాలంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. కొత్త భవనంలోని లోక్ సభ సభ్యులు సమావేశమయ్యే చాంబర్లో 888 మంది, రాజ్యసభ చాంబర్లో 384 మంది సభ్యులు కూర్చోవడానికి అనువుగా ఏర్పాట్లు చేశారు. ఇంకా లోక్ సభ చాంబర్లో ఉభయ సభల సంయుక్త సమావేశం నిర్వహిస్తే మొత్తం 1272 మంది సభ్యులు కూర్చుని విధులు నిర్వర్తించడానికి వీలు కల్పించారని అన్నారు. ఇదివరకు సంయుక్త సమావేశాలు పాత భవనంలోని సెంట్రల్ హాలులో నిర్వహించేవారు అయితే అక్కడ కేవలం 440 మంది కూర్చోవడానికే అవకాశముండేదని చెప్పారు. రూ.862 కోట్ల వ్యయంతో 4 అంతస్తులు, 39.6 మీటర్ల ఎత్తులో ఈ కొత్త భవంతిని కేంద్ర ప్రజా పనుల శాఖ నిర్మించింది. కొత్త సహస్రాబ్ది, శతాబ్ది మొదటి పాతికేళ్ల చివరిలో ప్రారంభమౌతున్న నూతన పార్లమెంటు భవనం భారత ప్రజాతంత్ర వ్యవస్థ మరింత సుస్థిరం, బలోపేతం కావడానికి దోహదం చేస్తుందనడంలో ఎలాంటి సందేశం లేదని అన్నారు. 'గోడలు, పైకప్పు పగుళ్లతో అత్యవసర పరిస్థితికి అవసరమైన ఏర్పాట్లు లేక పార్లమెంట్ హౌస్ (పాతది) మౌనంగా రోధిస్తోంది,' అంటూ 2012లో నాటి లోక్ సభ స్పీకర్ మీరా కుమార్ బాధపడిన పదేళ్లకే నూతన భవనంలోకి ఉభయసభలు తరలిపోవడం నిజంగా సంతోషదాయకమని విజయసాయి రెడ్డి తెలిపారు.

**ప్రజాస్వామ్యానికి ఆలయం పార్లమెంటు...**

'ప్రజాస్వామ్యానికి ఆలయమైన పార్లమెంటు మన జాతి ఆత్మకు ప్రతిరూపమని విజయసాయి రెడ్డి అన్నారు. ఇది భారత ప్రజలందరికీ, అన్ని రాజకీయపక్షాలకు చెందుతుంది,' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చెప్పిన మాటలు అక్షర సత్యాలని అన్నారు. అత్యంత సుందరమైన, విశాలమైన నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని కొన్ని పార్టీలు బహిష్కరించడం సబబు కాదనీ, ఈ పవిత్ర కార్యక్రమానికి అందరూ హాజరుకావాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సలహా సర్వజనులూ పాటించాల్సినంత ముఖ్యమైనదని అన్నారు. నూతన సన్సద్ భవన్ ప్రారంభం కావడం భారత ప్రజలందరికీ గర్వకారణం. ప్రజాతంత్ర పంథాలో పయనిస్తున్న 140 కోట్ల ప్రజలకు ఇది ఒక కొత్త పండగ. నూరేళ్లకు ఒకసారి వచ్చే ఇలాంటి ఉత్సవంలో భారత ప్రాతినిధ్య పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములైన అన్ని పార్టీలు, ఎంపీలు, నాయకులు పాల్గొనడం ఆనందదాయకం. 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగం పరిధిలో పయనించే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అసలు పట్టుమని పదేళ్లయినా కొనసాగుతుందా? అంటూ కొందరు పాశ్చాత్య మేధావులు వెలిబుచ్చిన అనుమానాలను భారత ప్రజలు పటాపంచలు చేశారని అన్నారు. ప్రజాస్వామ్యం మూకస్వామ్యం కాదని, ప్రజలందరి సంక్షేమం కోసం నడిచేదని, అందరి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కాపాడేదని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు నిరూపించారు. డా.రాజేంద్ర ప్రసాద్, పండిత నెహ్రూ, డా.బీఆర్ అంబేడ్కర్ సహా రాజ్యాంగకర్తల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా భారతీయులు నడుచుకుంటూ ఈ 73 ఏళ్లలో ప్రజాస్వామ్యాన్ని తమ జీవన విధానంగా మార్చుకున్నారు. నూతనోత్సాహంతో పరుగులు తీస్తున్న భారత ప్రజాస్వామ్యానికి కొత్త పార్లమెంటు భవనం వాహకంగా, ఆలయంగా నిలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం కలకాలం పచ్చగా వర్ధిల్లడానికి సువిశాల భారతం సానుకూలమైన, సారవంతమైన నేల అని భారత పౌరులు నిరూపించారని పేర్కొన్నారు. నూతన పార్లమెంటు భవనం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ముందుకు నడిపించడంలో తన వంతు పాత్ర పోషిస్తుందని మనం ధైర్యంగా చెప్పవచ్చుని విజయసాయి రెడ్డి చెప్పారు.

# హాస్టల్ విద్యార్థులను టాపర్స్‌గా తయారు చేయండి

- శతశాతం ఉత్తీర్ణత సాధించాల్సిందే - విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి
- వసతిగృహాలను ప్రారంభానికి సిద్దం చేయాలి
- విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్





విజయనగరం విజయభాను న్యూస్): ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల విద్యార్థులను టాపర్స్‌గా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. హాస్టల్ విద్యార్థులంతా వచ్చే సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, దీనికోసం విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే తగిన ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. మోడల్ స్కూళ్ల, కెజిబివిలు, ఎస్‌సి, బిసి, ఎస్‌టి, దివ్యాంగ సంక్షేమ వసతి గృహాలు, జ్యోతిభా పూలే బిసి గురుకులాలు, అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాష్టర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వారి హాస్టళ్లు, పాఠశాలల పరిస్థితి, సమస్యలను సమస్యలను తెలుసుకున్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అందుబాటులో ఉన్నారని చెప్పారు. ఈ మార్పులు పరీక్షా ఫలితాల్లో కూడా కనిపించాలని, ప్రయివేటు విద్యాసంస్థలను తలదన్నే విధంగా, ప్రతీ సంక్షేమ వసతిగృహంలో టెన్త్, ఇంటర్ శతశాతం ఉత్తీర్ణత సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ఈ మేరకు తగిన ప్రణాళికను తయారు చేసుకోవాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులు, అవగాహనా స్థాయి తక్కువ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు విద్యతోపాటు, వారి ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని, రక్తహీనత ఉన్నవారికి అవసరమైన పోషకాహారం, మందులను అందించాలన్నారు. కౌమార బాలికలకు వివిధ అంశాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక అంశాలు విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, దానికి పదును పెట్టేందుకు కృషి చేయాలని, వ్యక్తిత్వ వికాశంపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహారం విషతుల్యం కావడం, ఆహారంలో నాణ్యతాపం, లేక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా అస్వస్థతకు గురైనా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల విషయంలో నిర్లిప్తత పనికిరాదని, ప్రతిరోజూ అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. భోజన నాణ్యతను పరిశీలించేందుకు ప్రతీ విద్యాసంస్థలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు ఉన్న కాంట్రాక్టర్లను తొలగించి, నాణ్యమైన సరుకులను సరఫరా చేసే వారికే కాంట్రాక్టులు కేటాయించాలని ఆదేశించారు. త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కాబోతుందని, ఆరోజు నాటికి అన్ని వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు పరిపూర్ణంగా సిద్దం చేయాలని ఆదేశించారు.

సంక్షేమాధికారులు, ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లు వ్యక్తిగతంగా ప్రతీ పరిశీలించి, సిద్దం చేయాలని సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, విద్యుత్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించి, సిద్దం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, డిఇఓ లింగేశ్వరరెడ్డి, సాంఘిక సంక్షేమాధికారి పివి రత్నం, జిల్లా బిసి సంక్షేమాధికారి ఎం.యశోధనరావు, గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయాధికారి చంద్రావతి, ఇతర శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ యాజమాన్యాల విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో 301 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతి పాదనలకు ఆమోదం

చర్చించడం జరిగిందని, అందులో భాగంగా త్వరలో అక్రిడిటేడ్ జర్నలిస్టులకు వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి చర్యలు చేపట్టవలసినదిగా వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జిల్లా కో ఆర్డినేటర్ డా.రాజేష్ ను ఆదేశించారు. ఇప్పటి వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేయని జర్నలిస్టులు ప్రభుత్వ ఉత్తర్వులు 38, తేది 30-3-2023 ననుసరించి ధరఖాస్తు చేసుకొని సదరు ధరఖాస్తులను జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని అన్నారు. అంతకుముందు జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మెన్ వారికి పుష్పగుచ్చం అందజేసారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.రాఘవేంద్రరెడ్డి, ఎన్.ఎస్.ఆర్.కె. బాబురావు, ఎమ్ .చిట్టిబాబు, ఎస్.అనురాధ, డి.రాణి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి ఎస్.మోహనలక్ష్మి, వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ కె.వి.వి.ఎస్.ఎన్ రాజేష్ , ఆర్.టి.సి డిప్యూటి సి.టి.ఎమ్ జి.సత్యన్నారాయణ, కన్వీనర్ మరియు మెంబరు వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ్ కుమార్ కోసం మాట్లాడే స్థాయి వెంకటరెడ్డిది కాదు

**కాకినాడ పార్లమెంట్ ఇన్ చార్జ్, పీఏసీ సభ్యులు ఏనుగుపల్లి కృష్ణ**

కాకినాడ : నగరం తూర్పువాణి... ఈనెల 24వ తేదీన అమరావతి రైతుల చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు అమరావతిలో పాదయాత్ర చేపట్టిన జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావన్ కుమార్ ను అక్రమ అరెస్టు చేసినందుకునిరసనలు తెలిపితే అక్రమ కేసులు బనాయించారని, ఇటీవల అడ్రస్ లేని వైకాపా నాయకులు వెంకటరెడ్డి మా అధినేతను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందనీ, జై భీమ్ భారత పార్టీ కాకినాడ పార్లమెంట్ ఇన్ ఛార్జ్, పిఏసి సభ్యులు ఏనుగుపల్లి కృష్ణ విమర్శించారు. కాకినాడలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏనుగుపల్లి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా జడ శ్రావణ్ కుమార్ ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగిన మొదటిగా స్పందించే వ్యక్తి జడ శ్రావణ్ కుమార్ అని అన్నారు. మాస్క్ లేదని కిరణ్ కుమార్ అనే యువకుడిని పోలీసులు హతమార్చడం, పశ్చిమగోదావరి జిల్లాలో మర్మాంగం కేసులో, కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రజల మన్నలను పొందిన వ్యక్తిగా శ్రావణ్ కుమార్ ఉన్నారన్నారు. అడ్రస్ లేని వ్యక్తులు వెంకట రెడ్డి లాంటి వ్యక్తులు శ్రవణ్ కుమార్ ను విమర్శించే స్థాయి కాదని మీ స్థాయికి మాలాంటి నాయకులు కూడా ఎక్కువేనన్నారు. ప్రధాన ప్రతిపక్ష పాత్రలో జడ శ్రావణ్ కుమార్ ఉన్నారు కాబట్టి వైకాపా నాయకులకు, జగన్మోహన్ రెడ్డికి నిద్ర పట్టడం లేదన్నారు. హైకోర్టు న్యాయమూర్తి సివి నాగార్జున రెడ్డి శ్రావణ్ కుమార్ రాజీనామా లేఖను అంగీకరించలేదని, కానీ స్వచ్ఛందంగా శ్రావణ్ కుమార్ రాజీనామా చేసి ప్రజల పక్షాన పోరాటం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని కృష్ణ తెలిపారు. గడపగడపకు దగా ప్రభుత్వం పుస్తక ఆవేశం ఆవిష్కరణ దగ్గర నుండి జై భీమ్ భారత్ పార్టీ నాయకులపై అనేక రకాల కేసులు నమోదు చేసి చిత్రహింసలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, సుప్రీం లాంటి కుర్చీలో మా నాయకుడు కూర్చుంటే వారానికి ఒక రోజు కోర్టులు చుట్టూ తిరిగే మీ నాయకుడు మా నాయకుడు ముందు చేతులు కట్టుకొని నిల్చవలసిన పరిస్థితి అన్నారు. వెంకట్ రెడ్డి ఉండేది హైదరాబాదులోని కానీ ఆంధ్ర రాజకీయాల కోసం మాట్లాడం విడ్డూరంగా ఉందని పేటియం బ్యాచ్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని కృష్ణ హెచ్చరించారు.

## గాయత్రీకాలనీలో
# గడపగడపకు మన ప్రభుత్వం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో గాయత్రీకాలనీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈ నాలుగేళ్లలో లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీచేశారు. లబ్ది దారులుతో మాట్లాడారు. సమస్యలు పై ఆరాతీశారు. మళ్లీ జగన్ మోహన్ రెడ్డినే సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ కంబాల సందీఫ్, రాజాం వైఎస్ఆర్ సీపీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాల నాయుడులు, కరణం సుదర్శనరావు, గాయత్రీ కాలనీ వైఎస్ఆర్ సీపీ నేతలు కలమట శంకర్, అల్లాడ శ్రీను, జి.కృష్ణ, చెక్కా రాజేష్, గణేష్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ దృష్టికి రైల్వే పాఠశాల తొలగింపు సమస్య



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రైల్వే స్టేషన్ కు దగ్గర్లో చిరకాలంగా కొనసాగుతున్న రైల్వే స్కూలును అక్కడి నుండి తొలగించాలని నిర్ణయం దారుణమని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభిప్రాయపడ్డారు. ఈ మేరకు వారు విశాఖ ఎంపీ ఎం. వీ. వీ. సత్యనారాయణను ఎంవిపి కాలనీలోని ఆయన కార్యాలయంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిర్వహిస్తున్న ఈ పాఠశాలను రైల్వే అధికారులు శాశ్వతంగా ఇచ్చేసారని ఇప్పుడు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని ఎంపీకి తెలిపారు. ఇలాంటి నిర్ణయాన్ని రైల్వే అధికారులు వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు ఈ పాఠశాలలో 400 మంది బాల, బాలికలు చదువుకుంటున్నారని ఎంపీకి తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీ మాట్లాడుతూ యధాస్థానంలో పాఠశాలను చేయాల్సిన అవసరం లేదని, అక్కడే కొనసాగే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు .రైల్వే డిఆర్ఎం, జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తక్షణమే ఉత్తరం రాస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. లక్ష్మీనారాయణ, కె.వి .రమణ, పి.డి .ప్రసన్నకుమార్ ,యోగా టీచర్ తేజ, స్కూల్ అసిస్టెంట్ మదీనా, పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ కేంద్రాల్లో మెడికల్ సదుపాయం
### క్రమశిక్షణతో కూడిన విద్య కిక్ బాక్సింగ్
### సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో కిక్ బాక్సింగ్ సాధన చేస్తున్న విద్యార్థులు



కంచరపాలెం, విజయభాను న్యూస్ : విశాఖ పశ్చిమ నియోజకవర్గం స్థానిక 56వ వార్డు పరిధి కంచరపాలెం ఆర్ పి పేట ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆల్ ఇండియా ఎంసెంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అండ్ టైగర్ కిక్ బాక్సింగ్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు, మాస్టర్ గుండి జానకి రాము ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న కిక్ బాక్సింగ్ జీవీఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కిక్ బాక్సింగ్ జీవీఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో సాధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులను వెల్ఫేర్ సెక్రెటరీ సన్యాసి నాయుడు పర్యవేక్షించడం జరిగింది. అనంతరం ఆయన చేతుల మీదుగా కిక్ బాక్సింగ్ నేర్చుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు జీవీఎంసీ వారు పంపిణీ చేసిన పోష్టిక ఆహారాన్ని (డైటును) అందజేశారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ కేంద్రాలలో పిల్లలకు పోషక ఆహారంతో పాటుత్రాగునీరు, మెడికల్ సదుపాయాలను జీవీఎంసీ వారు కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ కోచ్ గుండి జానకి రాము,జీవీఎంసీ అధి కారులు, స్పెషల్ ఆఫీసర్ గా పి డబ్ల్యూ ఎ ఇ ఉషారాణి, శానిటేషన్ సెక్రటరీ ఆడారి నళిని,ఎమినిటీస్ సెక్రటరీ బినీత,ఎ ఎన్ ఎం సువర్ణ, మణి, మంగ, ఆశా వర్కర్స్ భవాని, అప్పల నరసయ్యమ్మ, కిక్ బాక్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ...
# రైల్ వే జనరల్ మ్యానేజర్ కి వినతి

**శ్రీకాకుళం, విజయభాను న్యూస్** : ఇచ్ఛాపురంలో నెలకొన్న పలు రైల్ వే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ ... శనివారం రైల్ వే సలహా సంఘం సభ్యులు కట్టా సూర్య ప్రకాష్ రావు, జనరల్ మ్యానేజర్ రింకేష్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా ఇచ్ఛాపురం నుండి విశాఖపట్నం వెళ్లేందుకు సరైన ట్రైన్ సౌకర్యం లేకపోవడం వల్ల విశాఖపట్నంకు ఉదయం పూట వెళ్లేందుకు నానాఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలాస నుండి విశాఖ వెళుతున్న డిఎంయూ ట్రైన్ ను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని కోరారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని
# జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం, విజయభాను న్యూస్ : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శనివారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.ముందుగా వేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాత సేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపజేశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు.అనంతరం 9 గంటలకు యాగశాలలో అర్చకులు ఆధ్వర్యంలో వేద పండితులు, వ్రత పురోహితులు తదితరులు ఆయుష్య హెూమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణహుతి గావించారు.ఈ కార్య క్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రహదారి దిగ్బంధం చేసిన భవన నిర్మాణ కాంట్రాక్టర్
## అగచాట్లు పడుతున్న ప్రజలు... పట్టించుకోని అధికారులు



అరకులోయ (విజయభాను న్యూస్) : పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణంలో నిత్యం రద్దీగా గా ఉండే స్టేట్ బ్యాంక్ వీధిలో భవన నిర్మాణ కాంట్రాక్టర్ పంచాయితీ సీ సీ రహదారిపై ఇసుక,చిప్స్ వేసి రహదారిని దిగ్బంధం చేయడమే కాకుండా రహదారి పైనే పనులు చేపడుతుండడంతో స్టేట్ బ్యాంక్, గ్రామీణ బ్యాంకులకు వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆటోలపై బ్యాంకులకు వచ్చే వివిధ గ్రామాల గిరిజనులు ఆటో వెళ్లేందుకు అవకాశం లేక.. చిప్స్ పైనుండి ఆటో తీసుకువెళ్లలేక ప్రమాదానికి భయపడి ఆటోలను దూరంగా కాళీ ప్రదేశంలో పార్టీలు చేసి కాలిబాటన ఇబ్బందులు పడుతూ గిరిజనులు బ్యాంకులకు వెళ్తున్నారు. ఇక ద్విచక్ర వాహన చోదకులు సైతం ఖాళీగా ఉన్న కొద్దిపాటి ప్రదేశంలో వాహనాలు నడుపుతూ అనేక అగచాట్లు పడుతున్నారు. భవన నిర్మాణ కాంట్రాక్టర్ పంచాయతీ రహదారి తన సొంత రహదారిల చేసుకొని ఇస్తా రాజ్యంగా ఇసుక, చిప్స్ వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా ఏమిటి రహదారి పైనే చిప్స్, ఇసుక వేసి పాద చారులకు , వాహన చోదకులకు ఇ బందులు కలిగిస్తున్నావని అడిగితే ఆ కాంట్రాక్టర్ అడిగిన వారిపైనే మండి పడుతున్నట్లు ప లువురు చెప్పుకుంటున్నారు. అధికారులు భవన నిర్మాణ కాంట్రాక్టర్ తో కుమ్మక్కు అయ్యారా అంటూ పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అల్లూరు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణ కాంట్రాక్టర్ పై, అలాగే ఆయనకు సహకరిస్తున్న అధికారులు సిబ్బందిపై తగుచర్యలు తీసుకోవాలని గిరి జనులు డిమాండ్ చేస్తున్నారు.

# త్రాగు నీరు అందించే పంపు హౌస్ పైపులైన్ పగిలినా పట్టించు కోని అధికారులు
### భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ డా.సందీప్ పంచకర్ల



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ వి ఎం సీ భీమిలీ జోన్ చిట్టివలస ప్రాంతం కొండపేటలో భీమిలి ప్రాంతానికి త్రాగు నీరు అందించే పంపు హౌస్ నుండి వచ్చే పైపులైన్ పగిలి రోడ్డు కు గొయ్యి ఏర్పడిందనీ ఈ గొయ్యి లో మురుగు నీరు చేరి దుర్గంధం రావడం మాత్రమే కాకుండా అందులో పాములు, విషపురుగులు రావడంతో ప్రమాదకరమైన పరిస్థితికి చేరి. పైపు లైన్ నుండి త్రాగు నీరు బయటికి రావడమే కాకుండా, మరుగుదొడ్ల నుండి గొయ్యిలో చేరిన మురుగు నీరు కూడా ఆ పైపులైన్ లోకి వెళ్లి భీమిలి ప్రాంత ప్రజలకు త్రాగు నీరుతో కలిసి చేరుతుందని. దీని వల్ల భీమిలి ప్రాంత ప్రజలు తీవ్ర అస్వస్థత పాలయ్యే అవకాశం ఉంది అని భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల హెచ్చరించారు. దీని పై ఆరు నెలల క్రితం గడప గడపకు ప్రభతం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే అవంతి కి ప్రజలు తెలిపిన ఇప్పటికీ ప్రయోజనం శూన్యం మని. ఈరోజు జనసేన పార్టీ తరుపున ఆ ప్రాంతంలో స్థానికులతో కలిసి డా. సందీప్ పంచకర్ల మరియు జనసేన పార్టీ నాయకులు నిరసన తెలిపి, ఆ గొయ్యిను శ్రమదానం చేసి మట్టితో పూడ్చే ప్రక్రియ చేపట్టారు. సమస్య వస్తే తాత్కాలిక పనులు కాకుండా కొత్త పిపులైన్ వెయ్యాలని జనసేన పార్టీ తరపున సందీప్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ నాయకులు చంద్ర రావు, శ్రీను బాబు, పరిమి భువనేశ్వరీ, అక్రమాన్ని దివాకర్, ప్రీతం, శంకర్ రెడ్డి , సతీష్, లక్ష్మి, వెంకట్, స్వరాజ్, రాజు, వాసు, సురేష్, నానాజీ, శివా మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## దక్షిణంలో 48వ రోజుకు చేరిన
# పవనన్న ప్రజా బాట కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖదక్షిణం నియోజకవర్గం జనసేన నాయకులు,32వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం శనివారం నాటికి 48వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గం లో పలు ప్రాంతాల్లో డాక్టర్ కందుల నాగరాజు పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెళ్లిన ప్రతిచోట ఆయనకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.ఈ సందర్భంగా32వ వ వార్డు పూతివారిమాన్యం వీధిలో పుష్పవతి అయిన మహాలక్ష్మి అనే అమ్మాయికి పట్టు బట్టలను అందజేశారు. అలాగే 36వ వార్డు సున్నపువీధిలో పుష్పవతి అయిన హాసిని అనే అమ్మాయికి కూడా పట్టు బట్టలను అందజేశారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తన సాయం అందుతుందని అన్నారు. నిరుపేదలందరికీ తన పరిధి మేరకు వారికి అవసరమైన సహాయం చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా తాను చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన వస్తుందన్నారు. దక్షిణ నియోజకవర్గంలో తన సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. జనసేన పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి స్థానిక నాయకత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు అంతోని , రామకృష్ణ , వర , శ్రీదేవి, కోదండ, మంగ , లలిత , రాజేశ్వరి , హేమ , దుర్గ , కుమారి, కందుల కేదార్నాథ్ , కందుల బద్రీనాథ్ తది తరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ భీమిలి అర్బన్ మండల కార్యవర్గ సమావేశం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక చిన్న బజార్ లో ఉన్న బి జే పీ కార్యాలయం లో భీమిలి అర్బన్ మండల కార్యవర్గ సమావేశం శనివారం జరిగిందని మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత తెలియజేశారు. ఈ సమావేశం లో భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ , పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని, అందుకు పార్టీలో ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిన వెంకటరమణ, నాయకులు, పోలుబోతు విజయ, తీగల ప్రభాకర్ రావు, పాసి అప్పలనాయుడు, చెన్నా రాము, గరికిన రామారావు, భవానీ, పోలిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంలో వాహనాలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : పెద్ద బజార్,బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ షెల్టర్ చలివేంద్రంలో కారు పార్కింగ్ చేయడం చూస్తుంటే ప్రయాణికుల కోసం ఈ గ్రీన్ షెల్టర్ ఏర్పాటు చేయలేదు.కేవలం వాహనాలు పార్కింగ్ కోసం మాత్రమే ఏర్పాటు చేసినట్లు గా స్పష్టం గా కనిపిస్తుంది. గతంలో ఇదే విధంగా ఈ గ్రీన్ షెల్టర్ లో వాహనాలు పార్కింగ్ చేస్తే కమీషనర్ బొడ్డేపల్లి రాము సైతం వార్నింగ్ ఇచ్చిన పరిస్థితి ఏ మాత్రం మారలేదు. శనివారం కూడా ఈ గ్రీన్ షెల్టర్ లో కారు పార్కింగ్ చేయడం చూసి ప్రజలు విస్మయం చెందారు.

## గాయపడిన జర్నలిస్టుకు ఏపీఎంఎఫ్ చేయూత



కాకినాడ (విజయభాను న్యూస్) : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన హెచ్ఎంటీవీ కెమెరామెన్ సప్ప శ్రీనివాస్ను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని ఏపీఎంఎఫ్ జిల్లా, కాకినాడ సిటీ కమిటీ అందించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వి దుర్గారావు మాట్లాడుతూ హెచ్ఎం టీవీ స్టాఫ్ కెమెరామెన్ సప్ప శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంకు గురవడం చాలా బాధాకరమని ఆయనకు యూనియన్ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ముందుం టామన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు వి సాయినాథ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు గాయాలు పాలైన శ్రీనివాస్కు యూనియన్, ప్రభుత్వం తరఫున అన్ని రకాల వైద్య సహాయాలు అందిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐజేయు మెంబర్ మహా న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు టీవీ7 కొండ, కాకినాడ సిటీ కార్యదర్శి బండి రాజేష్, కాకినాడ సిటీ ట్రెజరర్ లక్ష్మీనారాయణ, వీరు, జగదీష్, టీవీ 45 స్టాఫ్ రిపోర్టర్ వాసు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటికీ హీరోలను చూసే సినిమా టికెట్స్ కొంటున్నారు.. - శ్రీ లీల



ప్రస్తుతం ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరు అనగానే గుర్తొచ్చే పేరు శ్రీలీల. 'పెళ్లిసందడి'తో తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు వరుస సినిమాలతో అలరిస్తోంది. స్టార్స్ నుంచి యంగ్ హీరోల వరకు అందరి సరసన నటిస్తూ ఏకంగా ఎనిమిది చిత్రాలతో బిజీగా ఉంది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

"నిజం చెప్పాలంటే నేటికీ ప్రేక్షకులు సినిమా విడుదలయ్యాక మొదటి రోజు టికెట్స్‌ను హీరోల కోసమే కొంటున్నారు. నేను ఈ ఇండస్ట్రీకి కొత్తగా వచ్చాను. సినిమాలో నాకు ఎక్కువ ప్రాధాన్యం ఉండాలని.. అంతా నేనే కనిపించాలని అనుకోను. మంచి పాత్ర అయితే చాలు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయాలను కుంటాను. ప్రతి చిత్రంలోనూ విభిన్నంగా కనిపించాలని కోరుకుంటా. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నాను. ఒక్కరోజు కూడా ఖాళీగా ఉండడం లేదు. ఇంట్లో కంటే సెట్స్, షూటింగ్‌లలోనే ఎక్కువ సమయం ఉంటున్నాను. నా వర్క్‌ను చాలా ఎంజాయ్ చేస్తున్నాను. కెమెరా ముందు ఉండడం నాకు ఒక వ్యసనంగా మారిపోయింది" అని శ్రీలీల చెప్పింది. అలాగే తాను ఎంబీబీఎస్‌లో జాయిన్ అయినట్లు కూడా తెలిపింది. అమ్మ డాక్టర్ అని ఆ ఆసక్తితోనే తాను కూడా డాక్టర్ కావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఇంట్లో వాళ్లు ఈ విషయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకురారని చెప్పింది. త్వరలోనే సినిమాలు, చదువును బ్యాలెన్స్ చేసుకుంటానని తెలిపింది. ఇక శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, బాలకృష్ణ వంటి స్టార్ హీరోలతో కలిసి నటిస్తోంది. అలాగే రామ్ పోతినేని, నితిన్,విజయ్ దేవరకొండ, వైష్ణవ్ తేజ్ లాంటి యంగ్ హీరోలతో కలిసి ఆడిపాడనుంది. మరికొన్ని ప్రాజెక్ట్స్ కూడా లైన్‌లో ఉన్నాయి.

## నేను బాగానే ఉన్నా..



'నా మీద కొన్ని రోజులుగా వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు. తప్పుడు సమాచారాన్ని నమ్మకండి. ఇలాంటి రూమర్స్‌ను ప్రచారం చేయకండి. నేను చాలా సంతోషంగా ఉన్నాను' అంటూ టాలీవుడ్ సీనియర్ కమెడియన్ సుధాకర్ ఓ వీడియో విడుదల చేశారు. కొన్ని రోజులుగా సుధాకర్ చనిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆయన ఆరోగ్యం బాలేదని.. ఐసీయూలో ఉన్నారంటూ మరికొందరు రూమర్స్ వినిపిస్తున్నారు. వీటిపై స్పందిస్తూ సుధాకర్ ఈ వీడియో విడుదల చేశారు.

## 'మెన్ టూ' కామెడీ చిత్రం



నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటశాల, రియా సుమన్, ప్రియాంక శర్మ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'మెన్ టూ'. శ్రీకాంత్ జి. రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ మే 26న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో నటీనటులు బ్రహ్మాజీ, నరేష్ అగస్త్య మాట్లాడారు. వినోదాత్మకమైన ఈ చిత్రాన్ని చూసి అందరూ నవ్వుకుంటారన్నారు. ఈ సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రీ మూవీస్‌కు, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సృజనాత్మకతతో సరిహద్దులను చెరిపేస్తాం
## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్




ఆస్కార్ విన్నింగ్ మూవీతో వరల్డ్ వైడ్ పాపులారిటీ దక్కించుకున్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. ఆయన యువీ క్రియేషన్స్ లోని తన స్నేహితుడు విక్రమ్ రెడ్డితో చేతులు కలిపారు. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను ప్రారంభిం చారు. పాన్ ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈ సంస్థ రూపొందించనుంది. అదే సమయంలో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వేదికగా మారుతుంది.

నిర్మాణ సంస్థ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌లో విలక్షణమైన కథాంశాలతో పాటు తిరుగులేని వినోదాన్ని ప్రేక్షకులకు అందించటానికి సిద్ధంగా ఉంది. సినీ నిర్మాణంలో అసాధారణమైన ఆసక్తి తో పాటు ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని అందించాలనే ఆలోచన ఉన్న టీమ్ ఆధ్వర్యంలో ఈ నిర్మాణ సంస్థ ముందుకు సాగనుంది. సినీ పరిశ్రమలో ఎవరూ గుర్తించని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే దానికి కట్టుబడి ఉంది. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ "మా 'వి మెగా పిక్చర్స్' బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్త, వైవిధ్యమైన వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నాం. సృజనాత్మకతతో సినిమా సరిహద్దు లను చెరిపేస్తాం. ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో అభివృద్ధి చెందుతోన్న టాలెంట్‌ని ఇండస్ట్రీకి పరిచయం చేసి ఓ సరికొత్త ప్రభావాన్ని చూపించటమే లక్ష్యంగా పెట్టుకున్నాం" అన్నారు.

యువీ క్రియేషన్స్ విక్రమ్ మాట్లాడుతూ "ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కలిగిస్తోంది. ఎంతో ప్రతిభ ఉన్న నటీనటులు, రచయితలు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి "వి మెగా పిక్చర్స్" పని చేయనుంది. వెండితెరపై చూపించబోయే స్టోరీ టెల్లింగ్‌లో ఓ కొత్త ఒరవడిని తీసుకు రావాలనుకుంటున్నాం. దీని వల్ల సినీ ఇండస్ట్రీ హద్దులు చెరిపేయటమే మా లక్ష్యం" అన్నారు

## ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి రెండో పెళ్లి..
## వధువు ఎవరంటే?



ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 60 ఏళ్ల వయసులో రెండో పెళ్లి చేసుకున్నారు. గువాహటికి చెందిన ఫ్యాషన్ ఎంట్రప్రెన్యూర్ రుపాలీ బరూవాను వివాహమాడారు. ఇరు కుటుంబాలు, అతి కొద్దిమంది అతిథుల సమక్షంలో వీరు రిజిస్టర్ వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుపాలీని పెళ్లి చేసుకోవడం ఓ అద్భుతమైన ఫీలింగ్ అంటూ ఆనందం వ్యక్తం చేశారు. వేడుకల ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకోగా అవి వైరల్ అయ్యాయి. పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు, ఫ్యాన్స్ ఈ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 20 ఏళ్ల క్రితం.. నటి శాకుంతల బరూవా తనయ రాజోషిని పెళ్లి చేసుకున్నారు ఆశిష్. ఈ దంపతులకు ఒక కొడుకు ఉన్నాడు. పలు కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. ఆశిష్– రుపాలీ మధ్య కొంతకాలం క్రితం మొదలైన స్నేహం.. ప్రేమగా మారి పెళ్లి పీటలెక్కించింది. కోల్‌కతాలోని ఓ ప్రముఖ ఫ్యాషన్ స్టోర్‌లో రుపాలీకి భాగస్వామ్యం ఉందని సమాచారం. దిల్లీలో పుట్టి, పెరిగిన ఆశిష్ 1991లో 'కాల్ సంధ్య' అనే హిందీ చిత్రంతో తెరంగేట్రం చేశారు. 'పాపే నా ప్రాణం'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన ప్రతినాయక పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గాను తనదైన ముద్ర వేశారు. 'గుడుంబా శంకర్', 'అతిథి', 'తులసి', 'పోకిరి', 'లక్ష్యం', 'అలా మొదలైంది', 'నాన్నకు ప్రేమతో' వంటి ఎన్నో సూపర్‌హిట్ చిత్రాల్లో విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పించారు. ఇటీవల విడుదలైన 'రైటర్ పద్మభూషణ్' సినిమాలో హీరో తండ్రిగా కనిపించి, అలరించారు. 'రానా నాయుడు' వంటి వెబ్‌సిరీస్‌లోనూ ఆయన సందడి చేశారు. కన్నడ, తమిళ్, మలయాళం, బెంగాలీ, ఒడియా, ఇంగ్లిష్ చిత్రాల్లోనూ నటించిన ఆయన కెరీర్ ప్రారంభంలోనే (1995) జాతీయ అవార్డు అందుకున్నారు.

## రానా & తేజ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం



హీరో రానా డైరెక్టర్ తేజ కాంబినేషన్‌లో వచ్చిన నేనేరాజు నేనే మంత్రి సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఆ కాంబినేషన్ రిపీట్ కాబోతోంది. వీరి కలయికలో రాబోతున్న సినిమా త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. నేనేరాజు నెనేమంత్రి సినిమాలో రానా చేసిన జోగేంద్ర పాత్రకు మరింత బలంగా ఈ సినిమాలో రానా క్యారెక్టరైజేషన్ ఉండ బోతోంది. పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమాను తీర్చిదిద్ద బోతున్నారు దర్శకుడు తేజ. నంద మూరి బాల కృష్ణ హీరోగా 'టాప్ హీరో', 'దేవుడు','గోపినాథ్ ఆచంట... రానా & తేజ కాంబినేషన్ సినిమాను నిర్మించబోతున్నారు.

## క్వార్టర్స్‌లో సింధు శ్రీకాంత్, ప్రణయ్ సైతం
### లక్ష్యసేన్ పరాజయం
### మలేషియా మాస్టర్స్



కౌలాలంపూర్ : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మలేషియా మాస్టర్స్ టోర్నీ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల సింగిల్స్‌లో సింధు మెరువగా.. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణరు, కిదాంబి శ్రీకాంత్ సైతం క్వార్టర్స్‌లో కాలుమోపారు. మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్ పోరులో జపాన్ షట్లర్ అయా ఒహోరిపై వరుస గేముల్లో సింధు గెలుపొందింది. 21–16, 21–11తో ఎదురులేని విజయం నమోదు చేసింది. హెచ్.ఎస్ ప్రణరు మూడు గేముల మ్యాచ్‌లో పైచేయి సాధించింది. చైనా షట్లర్ లి షి ఫెంగ్‌పై 13–21, 21–16, 21–11తో మెరుపు విజయం నమోదు చేశాడు.

## మేమ్ ఫేమస్ ప్రివ్యూ




చిత్రం: మేమ్ ఫేమస్‌బీ నటీనటులు: సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్య, సార్య, సిరి రాశి, శివ నందన్, అంజి మామ, మురళీధర్ గౌడ్, కిరణ్ మచ్చా తదితరులు, సంగీతం: కల్యాణ్ నాయక్, ఛాయాగ్రహణం: శ్యామ్ దూపాటి, రచన, దర్శకత్వం: సుమంత్ ప్రభాస్, నిర్మాతలు: అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్, విడుదల తేదీ: 26-05-2023

ఇటీవల చిన్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. యువ దర్శకులు సైతం మంచి పాయింట్‌ను తీసుకుని, తక్కువ బడ్జెట్‌తో క్వాలిటీ ఉన్న చిత్రాలు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ వారం చిన్న చిత్రాలదే హవా. అలా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రమే 'మేమ్ ఫేమస్'. మరి యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కథేంటి? సినిమా ఎలా ఉంది?

కథేంటంటే: మయి అలియాస్ మహేష్ (సుమంత్ ప్రభాస్), బాలి అలియాస్ బాలకృష్ణ (మౌర్య చౌదర్య), దుర్గ (మణి ఏగుర్ల) చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. బండనర్సింపల్లిలో అల్లరి చిల్లరగా తిరుగుతూ జీవితాన్ని సరదాగా గడిపేస్తుంటారు. వాళ్లు చేసే గొడవలతో ఊరి రచ్చబండ ఎప్పుడూ పంచాయితీలతోనే కళకళలాడుతుంటుంది. అయితే, ఊరిలో ప్రతి ఒక్కరి చేత తిట్టించుకున్న ఈ ముగ్గురూ ఎలాగైనా ఫేమస్ అయ్యి అందరితో శభాష్ అనిపించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు. మరి అందుకోసం మయి తన ఫ్రెండ్స్‌తో కలిసి ఏం చేశాడు? ఫేమస్ అయ్యేందుకు వాళ్లు ఎంచుకున్న దారేంటి? ఈ ప్రయాణంలో పంచాయతీ ప్రెసిడెంట్ జింక వేణు (కిరణ్ మచ్చా), అంజి మామ (అంజి మామ మిల్కారి) వాళ్లకు ఎలా సహాయపడ్డారు. మయి, బాలిల ప్రేమ కథలు ఏ గమ్యానికి చేరాయి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.ఎలా సాగిందంటే: కథగా చెప్పుకోవాలంటే ఇది చాలా చిన్న లైన్. ముగ్గురు ఆవారా కుర్రాళ్లు ఎలాగైనా ఫేమస్ అయ్యి అందరితో శభాష్ అనిపించుకునేందుకు ఏం చేశారు? దాని కోసం ఎలాంటి దారి ఎంచుకున్నారు? ఈ క్రమంలో వాళ్లకు ఎదురైన సవాళ్లు ఏంటి? అన్నది అసలు కథ. ఈ కథ వినగానే ప్రతి ఒక్కరికీ అనుకోకుండానే జాతిరత్నాలు సినిమానే మదిలో మెదులుతుంది. ఎందుకంటే అందులోని మూడు ప్రధాన పాత్రల నేపథ్యానికి తగ్గట్లుగానే ఇందులోని కీలక పాత్రలు కనిపిస్తాయి. అయితే వాళ్ల ప్రయాణంలో పండే నవ్వులు.. ఎదురయ్యే ట్విస్ట్‌లు.. బలమైన సంఘర్షణ ఈ కథలో మచ్చుకైనా కనిపించదు. నిజానికి సినిమా మొత్తం చూశాక తొలుత ట్రైలర్ కట్ చేసిన ఎడిటర్ ప్రతిభను మెచ్చుకోవాలనిపిస్తుంది. విషయమే లేని సినిమాలో నుంచి 'ఏదో ఉంది. చూడాలి' అని ఆసక్తి పుట్టించేలా ప్రచార చిత్రాలు కట్ చేసినందుకు. ఇక చిత్ర విషయానికొస్తే ఓ క్రికెట్ ఎపిసోడ్‌తో సినిమా సాదాసీదాగా ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి మయి, బాలి, దుర్గా జీవితాలను పరిచయం చేస్తూ అసలు కథ మొదలవుతుంది. అయితే, వారిలో ఏ ఒక్కరి కథలోనూ అంతగా డెప్త్ కనిపించదు. మయీ బ్యాచ్ తరచూ ఏదోక గొడవ పెట్టుకోవడం.. ఊరి పెద్దలు రచ్చబండ దగ్గర పంచాయితీ పెట్టడం.. సర్పంచ్ నాలుగు చీవాట్లు పెట్టి ఆ వెంటనే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టులోని వెంకటేష్ తరహాలో దగ్గరకు తీసుకొని డబ్బు సాయం చేయడం.. ఇదేం సిల్లీ న్యూసెన్స్ అనిపిస్తుంది. ఇక మధ్యలో వచ్చే పెళ్లి బరాత్ సీక్వెన్స్, మయి – మౌనీకల ప్రేమ కథ.. బాలీ–బబ్బీల లవ్ ట్రాక్.. ఏ ఒక్కటీ ఆసక్తిరేకెత్తించదు. ఎప్పుడైతే మయి ఫేమస్ అవ్వాలని నిర్ణయించుకుంటాడో అప్పటి నుంచి కథలో కాస్త కదలిక వచ్చినట్లు అనిపిస్తుంది. అయితే, ఆ తర్వాత ఫేమస్ టెంట్ హౌస్ అనే కాన్సెప్ట్ ఎత్తుకొని ఓ సాగతీత వ్యవహారంతో ప్రేక్షకుల సహనానికి మరింత పరీక్ష పెట్టాడు దర్శకుడు. ఓ ఎమోషనల్ సీక్వెన్స్‌లో ప్రథమార్థానికి విరామమిచ్చిన తీరు ఫర్వాలేదనిపిస్తుంది. ద్వితీయార్థమంతా మయి బ్యాచ్ ఫేమస్ అయ్యేందుకు ఓ యూట్యూబ్ ఛానల్ పెట్టి ఎలాంటి పాట్లు పడ్డారన్నది చూపించారు. అందులోనూ ఏ కొత్తదనం కనిపించదు.

## డబ్ల్యూటీసీ ఫైనల్‌లో అతడికి అవకాశం వస్తే సంతోషిస్తా: గంగూలీ



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముంగిట టీమ్‌ఇండియా సెలక్టర్లకు భారత మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ కీలక సూచన చేశాడు. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ అందుబాటులో లేనందున అనుభవజ్ఞుడైన వెటరన్ వికెట్ కీపర్ వఅద్ధిమాన్ సాహా సేవలను ఉపయోగించుకోవాలని సూచించాడు. ఆ దిశగా సెలక్టర్లు యోచన చేయాలని కోరాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఇటీవల భారత జట్టును ప్రకటించారు. అందులో వఅద్ధిమాన్ సాహాకు చోటు దక్కలేదు. కేఎస్ భరత్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేశారు. "ఒకవేళ అతడి (వఅద్ధిమాన్ సాహా)కు అవకాశం వస్తే నేను సంతోషిస్తా. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో కేఎస్ భరత్ ఆడాడు. వఅద్ధిమాన్ సాహాకు ఎన్నో టెస్టులు ఆడిన అనుభవం ఉంది. కానీ, రిషభ్ పంత్ రాణించడంతో అతడికి అవకాశం రాలేదు. ఇది పూర్తిగా సెలక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంది" అని గంగూలీ పేర్కొన్నాడు.

# పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి

## - జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : రైతు భరోసా కేంద్రాలు ద్వారా పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సబ్సిడీ ధరపై రైతులకు సరఫరా చెయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి వి ఎ ప్రసాద్ రాజు అధ్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, సూక్ష్మ సేద్యం, పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ . ఖరీఫ్ 2023 సీజన్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా తగిన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులకు వీటిపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. . ఏపీ ఎం ఐ పీ ద్వారా సుమారుగా 300 ఎకరాలకు డ్రిప్ పైప్ లైన్ ఏర్పాటు చేయుటకు రైతులను లను ఎంపిక చేయాలన్నారు. వైయస్సార్ పశు బీమా పథకం కింద 1730 పశువులకు బీమా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 300 పశువులకు రిజిస్ట్రేషన్ జరిగిందని, మిగిలిన పశువులకు పది రోజుల్లో బీమా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అప్పలస్వామి, జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ కే మన్మథరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి, డి.యం మార్ఫెడ్, ఏపీ సీడ్స్ అభివృద్ధి అధికారి సాయినాథ్, ఏడి మార్కెటింగ్ యాసిన్ తదిత అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పోక్సో కేసులపై సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న పోక్సో కేసులలో పురోగతి సాధించాలని విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల (ఉమ్మడి విశాఖపట్నం జిల్లా) డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో సమావేశమైనా ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయాధికారి జీ. ఆనంది, పోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ, శనివారం ఉడా కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఫోక్సో స్పెషల్ కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయధికారిని ఆనంది మాట్లాడుతూ కేసులలో ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పరిధిలో వున్నా కేసు విచారణ న్యాయబద్ధంగా చేయాలని, పేద బాధితులకు న్యాయం జరిగేటట్లు విచారణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి జి నాగన్న, దిశ ఏసీపీ వివేకనంద, వెస్ట్ జోన్ ఏసీపీ అన్నపు నరసింహమూర్తి, మరియు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సంతోషం మన చేతల్లోనే ఉంటుంది

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : సంతోషం మనిషి చేతల్లోనే ఉంటుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం సైకాలజీ విభాగంలో హ్యూమన్ హ్యాపీనెస్(కాగ్నిటివ్ బిహేవియర్ థెరఫి) అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమస్య ఉత్పన్నం అయినపుడు చికిత్స చేయడం కంటే సమస్య ఎదురవకుండా చూడటం ప్రధానమన్నారు. ఈ దిశగా పాఠశాల స్థాయి నుంచి చిన్నారులను సిద్ధం చేయాలన్నారు.మానసిక నిపుణులు దీనికి అసవరమైన శిక్షణ కల్పించాలని సూచించారు. తద్వారా మంచి పౌరులను తీర్చిదిద్దడం, మానవ ఆనందం, ఆరోగ్యం సంరక్షించడం సాధ్యపడుతుందన్నారు. ఇతరులతో పోల్చుకుంటూ మనం మన సంతోషాన్ని కోల్పోతున్నామన్నారు. సంతోషానికి అంతర్గత ప్రేరణే ప్రధానమన్నారు. చిన్న కుటుంబాల తో సంతోషం కొంత తగ్గిపోతోందన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ ఒత్తిడి కారణంగా బి.పి, షుగర్ వంటి వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. మంచి మానవ సంబంధాలను కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. వైద్యంతో పాటు కాగ్నిటివ్ బిహేవియర్ థెరపి అందిస్తే మంచి ఫలితాలు సాధ్యపడతాయన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మానసిక సమస్యలు ఉత్పన్నం అయినపుడు చికిత్సకు వెళ్లడానికి వెనుకంజ వేయడం సరికాదన్నారు. మంచిగా ఆలోచించడం, మంచిగా పనిచేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. మానసిక సమస్యలను దూరం చేయడానికి యోగా ఒక సాధనంగా పనిచేస్తుందన్నారు. నిపుణుల ప్రసంగాలు ఎంతో ఉపయుక్తగా నిలుస్తాయన్నారు. ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల విభాగాధిపతి డాక్టర్ సి.రాధాకాంత్ మాట్లాడుతూ నేడు టెలి సైక్రియార్టీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆలోచనలు, మనస్సు, ప్రవర్తన సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామి రెడ్డి తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్-2023 పై సమీక్ష



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో విశాఖ నగరానికి మెరుగైన స్థానం పొందేటట్లు కావలసిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో స్వచ్ఛ సర్వేక్షణ్-2023కు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో 2023 కు సంబంధించిన స్వచ్ఛ సర్వేక్షణ్ యొక్క సర్వే బృందం త్వరలో నగరంలో పర్యటిస్తున్నందున, జివిఎంసి యంత్రాంగం సంసిద్ధం కావాలని, గత సంవత్సరం కంటే స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో విశాఖ నగరానికి మెరుగైన స్థానం పొందేలా దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ప్రజల్లో స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించాలని, ప్రతి ఇంట్లో తడి చెత్త నుండి సేంద్రియ ఎరువు తయారు చేసే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడును ఆదేశించారు. అలాగే ప్రజా, సామాజిక మరుగుదొడ్లలో అన్ని సదుపాయాలు ఉండే విధంగా చూడాలని ప్రధాని ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రతి ఇంట్లో శతశాతం వ్యర్థాలను విభజించి జివిఎంసి వాహనాలకు అందించేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జివిఎంసి చేపడుతున్న అభివృద్ధి పనులు, అవగాహన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినూత్నమైన ఆకారాలతో వస్తువులను తయారు చేసి పలు పార్కులలో ఏర్పాటు చేయాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ తో బిటి రోడ్లను వేయుటకు పలు రోడ్లను గుర్తించాలని ప్రధాన ఇంజనీరును కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడు, డిడిహెచ్ దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, డిపిఓ చంద్రిక, ఎపిఆర్ఒ నాగేశ్వర రావు, సి ఓ సి, ఎస్ బి ఎం, పీఎంయు బృందాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పనులకు బిల్లుల చెల్లింపులు వేగవంతం

- ప్రతివారం చేసిన పనులు రికార్డు చేసి, బిల్లులు అప్‌లోడ్ చేయండి
- గడప గడపకులో మంజూరైన పనులన్నీ వెంటనే ప్రారంభించాలి
- ఉపాధిహామీ పనుల్లో జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందనలు
- ఇంజనీరింగ్ పనులపై జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి బొత్స సమీక్ష



విజయనగరం ( విజయభాను న్యూస్) : ఉపాధిహామీ కన్వెర్జెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమాల కింద మంజూరైన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపును వేగవంతం చేస్తోందని అందువల్ల ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులను రికార్డు చేయడం, బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తదితర ప్రక్రియ తక్షణం పూర్తిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే నాలుగు నెలల కాలంలో ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులో సమస్యలు వుండబోవని, అందువల్ల జిల్లాలో చేపట్టిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇంజనీరింగ్ పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ నిధులతో చేపట్టిన పనులను ఇకపై ప్రతివారం రికార్డుచేసి, శనివారం నాటికి ఆన్‌లైన్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ పనులను నమోదు చేయడం, బిల్లులను అప్‌లోడ్ చేయడం వంటి అంశాల్లో ఉపాధిహామీ సిబ్బంది,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. జిల్లాలో ఫస్ట్ సిగ్నెటరీ కింద అప్‌లోడ్ చేసిన రూ.38 కోట్లు, రెండో సిగ్నటరీ కింద అప్‌లోడ్ చేసిన బిల్లులు మరో రూ.12 కోట్లు పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరగా చెల్లించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు.ఈ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి గాని, జిల్లా కలెక్టర్ దృష్టికి గాని ఇంజనీరింగ్ అధికారులు తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టంచేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లాలో మంజూరైన పనులన్నీ వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. మునిసిపల్ ప్రాంతాలు, విద్యుత్ ప్రాంత పంపిణీ సంస్థకు సంబంధించిన పనులకు నిధులు మంజూరు కాలేదని సిపిఓ బాలాజీ తెలిపారు. విద్యుత్ పనులకు సంబంధించి ఇపిడిసిఎల్ సి.ఎం.డి. పృథ్వీతేజతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నందున ముందస్తుగా నిధుల కోసం కోరకుండా మంజూరైన పనులు వెంటనే చేపట్టాలని మంత్రి సూచిం చారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో అధికారులతో మాట్లాడతామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో పను లు చేపట్టేందుకు అవసరమైన సిమెంటు కోసం పనులు చేపట్టేవారితో డి.డి.లు తీయించాలని చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పనులకు బిల్లుల చెల్లింపుపై కూడా మంత్రి సమీక్షించారు. దీనిపై రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడారు. జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కింద 1055 పనులు మంజూరు చేయగా 858 ప్రారంభించడం జరిగిందని పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా వివరించారు. 83 బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు.ఉపాధిహామీ, గడపగడపకు మనప్రభుత్వం కింద చేపట్టిన పనులు ఎలా జరుగుతున్నాయో తరచుగా మండలాల్లో పర్యవేక్షించాలని డిపిఓ శ్రీధర్‌రాజా, జిల్లాపరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్‌లను మంత్రి ఆదేశించారు.జిల్లాలో ధాన్యం సేకరణ పరిస్థితిపై మంత్రి పౌరసరఫరాల అధికారులు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో చర్చించారు. రబీ సీజనులో జిల్లాలో పెద్దగా లక్ష్యాలేమీ నిర్దేశించలేదని జె.సి. పేర్కొన్నారు.

### ఉపాధి హామీలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందనలు.....

ఉపాధిహామీ పనుల్లో జిల్లా జాతీయ స్థాయిలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని మంత్రి పేర్కొంటూ అధికారులను అభినందించారు. ఉపాధి పనుల్లో మన జిల్లా ప్రతిఏటా ఉత్తమ పనితీరును కనబరుస్తోందని, అదే పంథాను కొనసాగిస్తూ ఈ ఏడాది జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

ఈ సమావేశంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సిపిఓ బాలాజీ, పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా, గ్రామీణనీటి సరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్, ఇపిడిసిఎల్ ఎస్.ఇ. నాగేశ్వరరావు, డ్వామా పి.డి. ఉమాపరమేశ్వరి, మునిసిపల్ సహాయ కమిషనర్ ప్రసాదరావు, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పౌరసరఫరాల సంస్త మేనేజర్ మీనాకుమారి, డి.ఎస్.ఓ. మధుసూదనరావు, డిప్యూటీ సిఇఓ రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com